## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతిధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినది. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు - " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులను కుదిపివేస్తాయి. సంపూర్ణవిశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించేకళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక-ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే వ్రాస్తూవచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభము వద్దు, నష్టము వద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.


*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (0133)2460866, 2461955, 2460309*
*Phones: (0133) 2460866 E-mail : shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

In side cover page

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 13

# సృష్టికర్త పరమ ప్రసాదం
# ప్రఖర ప్రజ్ఞ

హిందీ మూలరచన :
వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
**పండిత శ్రీరామశర్మఆచార్య**
అనువాదము :
**డి.వి.ఆర్.మూర్తి, చీరాల**

ముద్రణ
**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,
హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


**1. చేతనా శక్తి విస్తరణ** 1

**2. అపనమ్మకాని(అనాస్థా)కి జనని దుర్బుద్ధి** 7

**3. భగవంతుని విషయంగా భ్రమలు** 10

**4. దైవీ శక్తుల సక్రమ వినియోగ విధి వ్యవస్థ** 12

**5. ఆత్మబలంతో ఉదయించిన పరిష్కృత ప్రతిభ** 16

**6. మానవీయ పురుషార్థం-దైవీ శక్తుల యుగ్మం** 19

**7. పాత్రతతో దైవీ అనుగ్రహ ప్రాప్తి** 21

**8. ప్రామాణికతకు జనని ఔదార్యం** 23

**9. జీవన సాధన - ఈశ్వర ఉపాసన** 26

**10. ప్రచండ ప్రతిభకు ఉద్గమస్తానం** 30

**11. యుగపరివర్తన ప్రతిభే చేస్తుంది** 37

**12. అనగఢత తొలగి సుగఢత వికసించాలి** 40

**13. గొప్ప ప్రయోజనాల కోసం ప్రతిభావంతుల ఆవశ్యకత** 42

**14. సద్బుద్ధి ఎలా ఉదయిస్తుంది?** 48

**15. ఈనాటి అత్యున్నత ఆవశ్యకత** 52


సృష్టికర్త పరమ ప్రసాదం : ప్రఖర ప్రజ్ఞ

## సంక్షిప్త సారం

మానవీయ అంతరాళాల్లో నిద్రిస్తున్న శక్తులు జాగృతమై విస్తృత రూపంలో ఎవరిలో కనబడినా, వారిని ప్రతిభావంతులు అంటారు. ఇవి సదుద్దేశ్యాల కోసం నియోగించబడినపుడు అవి దేవతల స్థాయికి చేరుతాయి. అటువంటివారు మహామానవులుగా గుర్తించబడతారు. దీనికి విరుద్ధంగా మనిషి ఈ సంపదను దుర్వినియోగపరచి అనుచిత కార్యాలలో వినియోగిస్తే వారు రాక్షస వ్యవహారాలు నడిపేవారుగా కనబడతారు. తమ ప్రతిభను జాగృతం చేసుకొని లోకకళ్యాణం కోసం వినియోగించేవారిని దూరదృష్టిగలవారుగాను, వివేకవంతులుగాను పిలువబడతారు.

నలువైపులా దుర్బుద్ధి రాజ్యమేలుతున్న చాలా చెడ్డ సమయమే ఇది. ఇదే మనిషిలో చేయకూడనివి (వర్జనీయములు) చేసే పాషాణ స్వభావంగల అడవి మనిషిగా తయారుచేసింది. దుర్బుద్ధి అపనమ్మకానికి జన్మనిచ్చింది. ఈశ్వరీయ శక్తుల విషయంలో కూడా నానారకాల భ్రమలు సమాజంలో వ్యాపించాయి. మనం నివసిస్తున్న ఈ యుగం భారీ మార్పుల పరంపరలతో నిండి ఉన్నది. ఇందులో ఎంతోమంది ప్రతిభావంతులు ఉదయించడం లేదా ఆత్మబలాన్ని ఆర్జించి సాధారణ ప్రజలలోని భ్రమలను తొలగించే ప్రక్రియ అతివేగంగా జరుగుతుంది. యుగ పరివర్తన ప్రతిభతోనే

జరుగుతుందనేది సునిశ్చితం. మనస్వీ ఆత్మబల సంపన్నులు మాత్రమే తన మరియు ఇతరుల నౌకలను నడిపించగలుగుతారు. ఇలాంటి సద్బుద్ధి ఎప్పుడు ఉదయిస్తే అపుడు ప్రజల మస్తిష్కాన్ని ఆవరించియున్న దుర్భావనలు తొలగిపోతూ ఉంటాయి. సృష్టికర్త దివ్యచేతన ప్రతి నిష్కల్మష అంత:కరణంలో అవతరిస్తుంది. చూస్తూ చూస్తూనే యుగం మారిపోతుంది.

నియంత అయిన సృష్టికర్త రాబోయే రోజులలో యోగ్యులకు అందించుచున్న పరమప్రసాదం – ప్రఖర ప్రజ్ఞా.

**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/- లు   3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు   ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రిమాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

**అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.**

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com



## 1. చేతనా శక్తి విస్తరణ

ఈ విశ్వంలో జడ పదార్థంతోపాటు చైతన్యం కూడా పెనవేసుకొని ఉంది. పనిచేసేది శరీరంగానే కనిపిస్తుంది. కాని నిజానికి దాని వెనుక చేతనా శక్తి పని చేస్తూ ఉంటుంది. ప్రాణం వెళ్ళిపోగానే శ్రేష్ఠమైన, ఆరోగ్యకరమైన ఈ శరీరం నిర్జీవమై పోతుంది. శరీరము నిర్జీవమై పనికి రాకుండా పోవటమేకాక కుళ్ళి నశించిపోతుంది. అంతేగాక ఈశ్వరీయ చైతన్యం కలసి ఉన్నంతవరకే ఈ శరీరం పనిచేస్తుందనే విషయాన్ని తెలియజేస్తుంది. రెండూ విడిపోవడంతోనే ఆట అంతా సమాప్తమవుతుంది.

ఏకాకి చైతన్యానికి తన స్వతంత్ర అస్తిత్వం అయితే ఉన్నది. దాని నిరాకార శక్తి అంతటా వ్యాపించి ఉన్నది. ఆకార రూపమైతే ఏదో ఒకచోట, ఏదో ఒకపేరు, రూప బంధనాలలో ఇరుక్కొని ఉండవలసి వస్తుంది. అది కొంత పరిమితికి లోబడి ఉంటుంది. ఇందువలననే అది కూడా కోరుకున్న క్రియాకలాపాలను నిర్వహించడానికి ఏదో శరీర కళేబరాన్ని ఆశ్రయించవలసి వస్తుంది. ఈ విధంగా దాని ప్రత్యక్ష పరిచయం కూడా సాధ్యమే. ప్రకృతిలోని లేజర్, ఎక్స్ కిరణాలు మొదలైన అనేక ధారలు నిరాకారంగా పనిచేస్తూ ఉంటాయి. వాటిని సూక్ష్మ పరికరములతో గమనించవచ్చు. ఇదే విధంగా ప్రపంచములోని వివిధ గతి విధులు ముఖ్యంగా ప్రాణికోటి క్రియాకలాపాల వెనుక ఒక అదృశ్య చేతన పని చేస్తున్నది. దీనినే భగవంతుడు మొదలైన పేర్లతో పిలుస్తూ ఉంటాము.

విరాట్ బ్రహ్మాండంలో వ్యాపించియున్న శక్తిని విరాట్ బ్రహ్మ లేదా పరమాత్మ అంటాము. ఆయనని సర్వవ్యాపి, న్యాయకర్త, సత్ – చిత్ ఆనందం మొదలైన ప్రత్యేకతలతో గుర్తిస్తాము. ఆ శక్తి యొక్క ఒక చిన్న భాగం జీవధారుల లోపల పనిచేస్తూ ఉంటుంది. మానవునిలో ఈ అంశ గొప్పగాను, అధికంగానూ ఉంటుంది. ఇందువలననే అతని అంతరాళాల్లో అనేక అలౌకిక శక్తులు నిద్రిస్తూ పడిఉంటాయి. వాటిని వికసింపజేసుకోవడం లేదా ఉపేక్షించి అలా సుషుప్తావస్థలో పడేసి ఉంచడం అనేది సొంత శ్రమ మీద ఆధారపడి ఉంటుంది.

ఈ శక్తుల మిశ్రమం ఎక్కడైనా సరే కావలసినంత ఎక్కువ విస్తృత స్వరూపాన్ని సంతరించుకుంటే దానినే ప్రతిభ అంటారు. సదుద్దేశ్యంతో వినియోగిస్తే ఈ ప్రతిభ దేవత్వస్థాయికి చేరుతుంది. మహామానవుల లాగా పరిచయం చేస్తుంది. కాని మనిషి తనకు లభించిన ఈ శక్తులను స్వతంత్రంగా అనుచిత కార్యాలలో గనుక ఉపయోగిస్తే ఆ దుర్వినియోగమే దైత్యునిగా మారుతుంది. దైత్యులు తన మరియు తనతో ఉండేవారి ఆపదలకే కారణమవుతారు. కాని దేవతలు అడుగడుగునా తమ వినయం, ఉదార స్వభావంతో తమ పలుకుబడి ఉన్నచోట సుఖశాంతులు మరియు ప్రగతి వాతావరణాన్ని సృష్టిస్తారు. దైత్యస్థాయి అనుకరణ వలన పతన పరాభవాలే ఎదురవుతాయి.

---

**దైత్య (Gaints): గొప్ప శక్తిగల వారు కానీ, దానిని సదువయొగము చేయరు.**



దానిలో తాత్కాలిక లాభం కనబడినా చివరికి దుర్గుణాల దుష్పరిణామమే ప్రత్యక్షమవుతుంది.

సృష్టి నియమాలలో కర్మ మరియు దాని ప్రతిఫలం మధ్య కొంత సమయం పట్టేవిధానం ఉన్నది. విత్తనం నాటిన తరువాత వృక్షం తయారుకావడానికి కొంత సమయం పడుతుంది. గర్భాదానం తరువాత కొన్ని నెలలకు శిశువు జన్మిస్తుంది. ఈనాటి పాలు ఎక్కడికో వెళ్ళి మర్నాడు పెరుగుగా మారుతుంది. తినకూడని పదార్థాలు తిన్నపుడు విరోచనాలు వాంతులు కావడానికి కొంత సమయం పడుతుంది. చాలామందిలో అప్పటికప్పుడు కర్మఫలాన్ని ఆశించే చిన్నపిల్లల స్థాయి బుద్ధి ఉంటుంది. ఆలశ్యం అయ్యేకొలది అధైర్యపడతారు. ఆవాలు అరచేతికి రాగానే మొక్కలు మొలవడానికి రేపటిదాకా వేచి చూడకుండా ఉంటే బాగుండు అనుకుంటారు. తొందరపాటు ఆత్రుతను ఉత్పన్నం చేస్తుంది. మనసు కలవరపడుతుంది. అది ఎంత క్షణికమైనా దు:ఖదాయకమైనా తాత్కాలిక లాభాన్నె పూర్తిగా కోరుకుంటాడు. విద్యార్థిని పండితుడిగా, బలహీనులను పహిల్వానులుగా, మందబుద్దులను చురుకైనవారిగా, పేదవానిని ధనవంతునిగా మార్చే వివేకవంతమైన దూరదృష్టి ఎటుపోతుందో తెలియదు. ఇదే మానవుడు చేసే ఏకైక తప్పు. దీనికారణంగా అతడు తన జీవన ఉద్దేశ్యాన్ని, స్వరూపాన్ని, శ్రేష్ఠత్వాన్ని కూడా మరచిపోతాడు. దారితప్పి ముళ్ళపొదల్లో ఎదురు దెబ్బలు తింటూ తిరుగుతూ ఉంటాడు. ఈ పొరపాటు చూసి అనేకసార్లు, "మనిషి నిజానికి ఈశ్వరుని సంతానమే కాదు డార్విన్ సిద్ధాంతం ప్రకారం అయోగ్యమైన వానర సంతానమే"

అని అంగీకరించవలసి వస్తుంది.

ఈ వ్యంగ్య పరిహాసం మానవుని అభ్యంతరకర ఆలోచనల గురించి చేయబడింది. ఈ కారణంగానే అతని చరిత్ర మరియు వ్యవహారంలో భ్రష్టత్వం చోటు చేసుకుంటుంది. రకరకాల ఆరోపణలు, పితూరీలు ప్రారంభమవుతాయి. దుష్ట చింతనే భ్రష్టాచరణకు కారణం. ఈ కారణంగానే అనేక అవాంఛనీయ సంఘటనలు తలకు చుట్టుకుంటాయి. దారి తప్పిన కారణంగానే అయినా, కర్మఫలం అనుభవించకుండానే విముక్తి లభించదని చెప్పవలసిన అవసరం లేదు. ఆహర లోభంతో పక్షులు, చేపలు వేటగాడి చేతికి చిక్కి తమ ప్రాణాలను పోగొట్టుకోవడం చూస్తుంటాము. ఎంత బాగా తర్కించి, తెలివితో పని చేసినా, ఏది నాటామో అదే కోయవలసి వస్తుంది.

భ్రమలకు, వికృతులకు, ఆపదలకు ఇదే కేంద్రం. ఈ సుడిగుండంలో చిక్కుకున్న అధికశాతం మంది గర్హించదగిన క్రియాకలాపాలను ఆచరిస్తూ దుర్గతిపాలవుతూ ఉంటారు. ఈ తప్పును సరిదిద్దుకోగలిగితే మనిషిని ఈశ్వరుని వారసునిగా జ్యేష్ఠ రాజకుమారుడుగా చెప్పడంలో ఎవరికైనా సందిగ్ధత ఎందుకుంటుంది? మరి అతని ప్రవృత్తి స్వార్థపూరితమైన ఆనంద రసాస్వాదన చేయడంలో ఎందుకు అడ్డంకిగా నిలవాలి? కామం, తృష్ణ, అహంకారాల ఇనుప సంకెళ్ళలో చిక్కుకుని జైలులో ఖైదీలాగా విడంబనలు ఎందుకు భరించాలి? శ్మశానంలో ఉండే వ్యక్తులలాగా నీరసంగా,

---

విడంబన : అనుసరించుట, విస్తరించుట, కూడనిది చేయుట. ఉదాహరణకు రక్షకుడు భక్షకుడగుట



నిష్ఠూరమైన, హేయమైన జీవనాన్ని ఎందుకు జీవించాలి? ఏడుస్తూ, ఏడిపిస్తూ, భయపడుతూ, భయపెడుతూ ఎందుకు జీవించాలి?

ఈ సంసారంలో చీకటి వెలుగులు రెండూ ఉన్నాయి. స్వర్గమూ ఉంది. నరకమూ ఉంది. పతనమూ ఉంది. ఉత్థానమూ ఉంది. భయమూ, ఆనందమూ రెండూ ఉన్నాయి. ఈ రెండింటిలో మనిషి ఏదికావాలంటే దానిని ఇచ్ఛానుసారంగా ఎన్నుకోవచ్చు. ఏమి చేయాలన్నా అందరికీ వెసులుబాటు ఉంది. **అయితే కర్మఫలం నుండి ఎవరూ తప్పించుకోలేరు. అదొక్కటే ప్రతిబంధకం. సృష్టికర్త నిర్ధారించిన క్రమాన్ని ఉల్లంఘించడం సాధ్యం కాదు. పనిచేయడానికి స్వతంత్రత ఉంటూనే దాని పరిణామాన్ని అనుభవించే బాధ్యతను కూడా వహించాలి.** ఈ ప్రక్రియ పరిపక్వం కావడానికి కొంత ఆలస్యం కావచ్చనేది వేరేవిషయం. కోర్టులో కేసు వేశాక వాద ప్రతివాదనలు పూర్తయి శిక్షవేయడానికి న్యాయాధీశుడు కొంత సమయం తీసుకుంటాడు. ఈశ్వరుని కార్యక్షేత్రం ఇంకా ఎక్కువ విస్తృతమైనది. అందువల్ల న్యాయం చేయడంలో ఆలశ్యం జరిగితే మనిషికి ధైర్యాన్ని పోగొట్టుకోవలసిన అవసరం ఉండదు. అక్కడ అంతా నిరాశే ఉంటుందని సందేహించవలసిన అవసరం ఉండదు. చాతుర్యంతో ఇక్కడ అనేక అపరాధాలకు దండన పడకుండా తప్పించుకోవచ్చు. కాని సర్వవ్యాపి, సర్వసాక్షి అయిన న్యాయాధీశుని న్యాయంలో ఎవరికీ అలాంటి అవకాశం లభించదు. ఈ వాస్తవాన్ని నమ్మని కారణంగా ప్రజలు నాస్తికులుగా తయారవుతారు. కర్మఫల నమ్మకాలను అవహేళన చేస్తూ స్వేచ్ఛగా వ్యవహరిస్తూ ఉంటారు. సమయానుసారంగా క్రియకు ప్రతిక్రియ ఎదురైనపుడు వివేకం గుర్తుకు వస్తుంది.

ఇక్కడ ఈశ్వరుడు, జీవులు ఒకరికొకరు అవిచ్ఛిన్నంగా ఉంటూ ఉన్నారనే విషయం గురించి చర్చ జరుగుతున్నది. వీరు అత్యంత దృఢమైన భావనలు మరియు అవిచ్ఛిన్న స్నేహితులు, సహచరులు లాగా ఉంటారు. ఈవిధంగా ఆలోచిస్తే సమర్థ బీజం నుండి ఉత్పన్నమైన సమర్థబాలకుడు సహకారాన్ని పొందగలగాలి. దుఃఖదాయకమైన లేమినుండి సులభంగా బయటపడగలగాలి. కాని విడంబన ఏమిటంటే వీరు అపరిచితులుగానే వ్యవహరిస్తున్నారు. మహానగరాలలో ఒక భవనంలో ఉండే ఎంతోమంది కిరాయిదారులు ప్రక్కప్రక్కన ఉంటూనే కనీసం పరిచయాలు కూడా లేకుండా జీవిస్తున్నారు. మనం మన శరీరం లోపలి అవయవాలను సైతం పూర్తిగా ఎక్కడ అర్థం చేసుకుంటున్నాము ! శరీరంలో దాగి ఉన్న విషాణువులు కూడా తెలియవు. వాటి కారణంగా రాబోయే ఆపదలను తెలుసుకుని ప్రత్యామ్నాయ ఉపాయాలు, చికిత్స గురించి ఆలోచన కూడా రావడం లేదు. తెలివైన వాడు అని చెప్పబడే మనిషి యొక్క ఈ మతిమరుపు చూస్తుంటే అతనిని మూర్ఖుడు అనడం ఏ మాత్రం అనుచితం కాదు. ఆరోగ్యంగా కనబడేవారు కూడా అనారోగ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. చెదలు పట్టిన కొయ్యలాగా లోపల లోపలే డొల్లగా, బోలుగా తయారవుతున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే అణువు మొదలు కొని విరాట్ విభుని కణకణంలో ఒక అత్యంత మంచి వ్యవస్థ వ్యాపించి ఉన్నా ఈ భూమిలో నాటేవాడు, కాపలావాడు లేడు అని, ఏది కావాలంటే అది చేయడం, కావాలనుకున్నదానిని పొందడానికి ఇష్టం వచ్చినట్లు చేయడంలో ఆక్షేపణ ఏదీ లేదని మోసపోతూ ఉంటారు. సాధారణ చలామణిలో ప్రస్తుతం ఇలాంటి ఆలోచనలే రాజ్యమేలుతున్నాయి.



## 2. అపనమ్మకాని(అనాస్థా)కి జనని దుర్బుద్ధి

ఈ భ్రమల వలన ఒక హాని ఏవిటంటే మనిషి యధేచ్ఛగా దురాచారిగా తయారవుతాడు. తన దారిలో బాణపు కొనలులాంటి ముళ్ళను పాతుకుంటూ వెళ్తాడు. వద్దనుకుంటూనే అంధకారమయ పరిస్థితులను పిలిచి కావలించుకుంటాడు. పేదరికం, ఆపదలు దాదాపు ఇందువల్లే కనబడతాయి. ఆలోచన సరిగా ఉండి, దాని వెలుగులో సక్రమమైన మార్గంలో నడవగలిగితే అందరూ కలిసిమెలసి నవ్వుతూ నవ్విస్తూ జీవిస్తారు. ఒకరినొకరు ఉన్నతస్థాయికి చేరడంలో, ముందుకు సాగడంలో సహకారం అందిస్తారు. అపుడు సామూహిక సాధనలలో కూడా ప్రజలు ఆనందంగా ఉంటారు. అభీష్ట వాతావరణం నెలకొంటుంది. ప్రతివ్యక్తికి తన అరుణోదయాన్ని అనుభవించే అవకాశం లభిస్తుంది. కాని ఆ దుర్బుద్ధి ఏమని చెప్పాలి? అది మనిషిని కట్టుబాట్లను, క్రమశిక్షణను, త్యాగాలను తుంచివేసే ఉద్దండ స్వభావంగల అడవిమనిషిని తయారుచేసి పెట్టింది.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మనిషిని కోతిగా మార్చే రెండు తప్పులు ఒకేసారి జన్మించాయి. మొదటిది పూర్తిగా అందరినీ ప్రక్కకునెట్టి ముందుకుసాగే క్రమాన్ని ఆచరించుట. రెండవది తన స్వరూపాన్ని, కర్తవ్యాన్ని, ఉద్దేశ్యాన్ని మరచిపోవడం మరియు తనకు అతి దగ్గరగా ఉండే ఉదార స్వభావంగల పరమ సజ్జనుడైన భగవంతుని తెలుసుకోవడానికి కూడ ఇష్టపడకుండా అవమానించే అన్యమనస్కత. తమకన్నా ఎక్కువ శక్తితో సంబంధం పెట్టుకోవాలనే విషయం చిన్న

పిల్లలకు కూడా తెలుసు. ఎవరు ప్రేమగా లాలించి ఒడిలోకి తీసుకుంటారో, ఎవరి వద్ద ఆటబొమ్మలు, చాక్లెట్లు, బహుమతి వస్తువులుంటాయో వారివైపే పిల్లలు మొగ్గు చూపుతారు. చిన్నపిల్లలకు ఉన్న తెలివికూడా మనకు లేదు. మనిషి భగవంతునికి ఆంతరంగికునిగా లేదా ఆయనను తన ఆంతరంగికునిగా తయారుచేసుకోవడంలో ఎందుకు ఉపేక్షిస్తున్నాడో ఆశ్చర్యం వేస్తుంది.

ఎత్తున ఉన్న పెద్ద చెరువులో నీళ్ళు అధికంగా ఉంటాయి. దగ్గరలోనే తక్కువ నీళ్ళు ఉన్న గుంట ఉంటే రెండింటి మధ్య అసాధారణ తేడా ఉంటుంది. అయినా కూడా రెండింటి మధ్య చిన్నకాలువ తయారుచేస్తే పైన ఉన్న చెరువు నీరు క్రింద ఉన్న గుంటను నింపడం వెంటనే ప్రారంభిస్తుంది. రెండు జలాశయాలు సమాన స్థాయికి చేరేవరకు ఆ క్రమం కొనసాగుతూనే ఉంటుంది. పై చెరువు నీళ్ళు తగ్గినా తగ్గవచ్చు గాక క్రింది చెరువు నీటిమట్టం ఖచ్చితంగా అంచుకు చేరుతుంది.

ఈశ్వర సాన్నిధ్యానికి చేసే ప్రయత్నం అంధ విశ్వాసం కాదు. దానిని సరియైన రీతిలో అర్థం చేసుకోలేకపోతే ఎండమావిల వెంట దారి తప్పి తిరిగే జింకలాంటి భ్రమగ్రస్తులలాగా కుప్పిగంతులు వేస్తూ ఉండవలసిందే. అపుడు దుఃఖం, ఆపదలు అపజయాలే ఎదురవుతాయి. ఆగకుండా నెమ్మది నెమ్మదిగా వెళ్ళే చీమ కూడా పర్వతశిఖరాన్ని చేరగలిగినపుడు, ఈశ్వర సాన్నిధ్యానికి సరియైన మార్గం లభించినపుడు ఆ దిశగా ఆశ్చర్యకరమైన విజయం లభించదనడానికి ఏ కారణమూ కనిపించదు.

శక్తివంతుల సామీప్యం, సాన్నిధ్యం మనిషికి ఎప్పుడూ



లాభదాయకమే అని చెప్పనవసరంలేదు. సుగంధాన్ని వెలిగించడంతోనే దుకాణంలోని అనేక వస్తువులు పరిమళిస్తాయి. చందన చెట్టు సమీపంలో పెరిగే మొక్కలన్నీ అలాంటి సుగంధాన్ని వెదజల్లేవిగానే తయారవుతాయి. పారస్మణి తాకడంతోనే ఇనుము బంగారంగా మారుతుందనే ఉక్తి సర్వదా చెప్పబడుచున్నది. కల్పవృక్షం క్రింద కూర్చునే వారు కోరుకున్నది లభిస్తుందనేది వింటూ ఉంటాము. కొన్ని అమృత బిందువులు నోటిలో పడితే శవం లేచి కూర్చుంటుంది. తుమ్మెద తన సంకల్పశక్తితో చిన్నచిన్న కీటకాలను తనలాగా మార్చుకుంటుంది. పచ్చదన సామీప్యంలో ఉండే మిడతలు, పాముల రంగు ఆకుపచ్చగా మారుతుంది. ముత్యపు చిప్పలో పడే స్వాతి చినుకులు ముత్యాలుగా మారడం, వెదురు కుప్పలో వెదురువంశం ఉత్పన్నం కావడం సుప్రసిద్ధం. వీటిలో ఎన్ని నిజాలున్నాయి, ఎన్ని తప్పులున్నాయి అనే మీ మాంస ఇక్కడ అనవసరం. కాని మహనీయుల సాన్నిధ్యంలో ఉండేవారు వారి లాంటి ప్రత్యేకతలనెన్నింటినో సొంతం చేసుకుంటారనేది సునిశ్చితం. రాజదర్బారులో ఉండేవారు కట్టుబాట్లన్ను చక్కగా పాటిస్తారు. ప్రతి ఒక్కరూ పెద్దవాళ్ళ సాన్నిధ్యాన్ని కోరుకుంటారు. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సర్వశక్తివంతునితో సంబంధం ఏర్పరచుకోవడానికి మనం చేసే ప్రయత్నం కుటుంబీకుల మీద చూపించే ఆత్మీయతంత కూడా ఉండడం లేదు. అదే గనుక సాధ్యమైతే మనం ఇలా జడ పదార్థంలా పడి ఉండేవారము కాదు. ఏదో రకంగా తింటూ తిరుగుతూ కాలయాపన చేసే స్థితిలో పడి ఉండేవారము కాదు .

## 3. భగవంతుని విషయంగా భ్రమలు

ఈ సందర్భంలో మరో అతిపెద్ద మూర్ఖత్వం ప్రజల మనసులతో లోతుగా పాతుకుపోయి ఉంది. భగవంతుడు అనగా సిద్ధాంత రహితంగా, నిశిరాత్రిలో బహుమతులను పంచే ఏదో భూత ప్రేతాల కల్పన ప్రవేశించింది. ముక్కు గీరుకుంటూ బహుమతులు పంచుతూ భక్త జనుల వెనుక పడతాడనుకుంటాము. కొద్దిపాటి పూజా - పారాయణ గానాబజానాతో ఉబ్బితబ్బిబ్బై కోరినవరాలను ఇస్తాడని, ప్రతి ఒక్కరి అనవసరమైన, అనుచితమైన కోర్కెలు కూడా తీరుస్తాడనే భ్రమలు రాజ్యమేలుతున్నాయి.

అంతేకాకుండా ఈ పరమేశ్వరునిలో ఇంకొక చెడ్డ అలవాటు మరొకటి ఉంది. పూజా విధానములో చిన్న పొరపాటు దొర్లినా కూడా అగ్గిమీద గుగ్గిలమవుతాడు. నిన్నటి వరకు భక్తునిగా గుర్తించిన వారిని నేడు ప్రాణాలు తీయడానికి కూడా సిద్ధపడతాడు. తన భక్తుడు మరో దేవతను పూజించడం మొదలుపెడితే దాని గురించి కూడా బాగా దండిస్తాడు.

జాతులు, వర్గాలు, కవులు, మత మతాంతర ప్రజలు తమ తమ పద్ధతిలో అన్వేషించి, తమ నమ్మకాలకు అనుగుణంగా నామ రూపాలనిచ్చే ఈనాటి సర్వశక్తివంతుడైన పరమేశ్వరుడితడే. ఈ కాలభైరవునితో ఎవరికైనా ఏం మంచి జరుగుతుందో అది పూజించేవారికే తెలియాలి. అది మాత్రం ఖచ్చితం. ఈ స్వయంభూ దేవతల స్వయంభూదళారుల అయిదువేళ్ళు ఎపుడూ నేతిలోనే మునిగి ఉంటాయి. వారు కోరికలను తీర్చడం లేదా పేదరికాన్ని దూరం చేయడం చేయించడంలో అన్ని వేళలా తమ దళారుల వ్యాపారాన్నే



పెంచుతూ పోతారు.

ఆలోచించవలసిన విషయం ఏమిటంటే ఎటువంటి సిద్ధాంతాలూ లేకుండా కానుకలు, ముఖస్తుతుల మోహంలో పడి ఏ వందిమాగధుని మంచి - చెడ్డ కోరికలను తీర్చేవాడెవరైన పరమేశ్వరుడవుతాడా? ఈ సందర్భంగా ఏ విధంగా ఆలోచించినా కూడా దానికి జవాబు కాదనే చెప్పవలసి వస్తుంది. ఎందుకంటే ఇదే పరంపర గనుక నిజంగా ఉంటే కాస్తో కూస్తో మిగిలియున్న వివేకశీలత, న్యాయనిష్ఠ భూతద్దం వెదికినా కనబడకుండా ఎగిరిపోతాయి.

ఆశలు పెంచుకొని ప్రార్ధనలు చేయడం మరియు చెంచాగిరీ లాంటి అతివాద స్థాయికి చేరుకున్న ఇలాంటి పరమేశ్వరుని భక్తులు కోరికలు తీరనపుడు వందలరెట్లు తిట్టడం కూడా చూస్తూ ఉంటాము. ఈ భ్రమలు, నమ్మకాలవలనే పరమేశ్వరునిగా నమ్మితే దానితోపాటు దీనివెనుక వాస్తవికత ఏదీ లేకపోవడం వలన ప్రయోజనం కూడా ఏమీ ఉండదనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి. అంధుని చేతిలో ఎప్పుడో ఒకసారి పక్షి పట్టుబడినంత మాత్రాన ఆ భ్రమలు నమ్మకాలకు బలం చేకూర్చలేవు.

పై వాక్యాలను చదివిన తరువాత పూజా పారాయణలు చేసేవారి నమ్మకాలు డోలాయమానంలో పడవచ్చు. కొద్దిపాటి అసందిగ్ధ మనసుతో చేసే పారాయణాడంబరాలు కూడా తగ్గవచ్చు. భక్తివాదం చాటున ఈ మిధ్యా భ్రమల జంజాటాన్ని వ్యాపింపచేసే వారయితే తమ వ్యాపారం నష్టపోతుందని అనిపించినపుడు ప్రతిపక్షం మీద ఏ స్థాయి ఆక్రోశాన్నైనా వెళ్ళగక్కుతారు. కాని నిజమైన ఆధ్యాత్మికతను స్థాపించడం కోసం దీనిని కూడా భరించగలిగే సహనశీలత కావాలి.

## 4. దైవీ శక్తుల సక్రమ వినియోగ విధి వ్యవస్థ

భ్రాంతుల స్వరూపాన్ని తెలుసుకున్న తరువాత వాటికి సమాధానాన్ని కూడా తెలుసుకోవాలి. దేని ఆధారంగా ఈ ధూళి మేఘాలు తయారుచేయబడ్డాయా, దాని వెనుక ఉన్న వాస్తవం ఏమిటో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయాలి.

**సంసారంలో కనిపించే జడపదార్థాలతో పాటు సర్వవ్యాపి నియామక శక్తి కూడా ఒకటుందని, అది సంభ్రమాశ్చర్యాలతో నిండిన ఈ బ్రహ్మాండాన్ని తయారుచేయడం మొదలుకొని ఇంకా తెలియని వాటెన్నింటినో సృష్టిస్తూ ఉంటుందని తెలుసుకోవాలి.**

అసలుకు నకిలీలు ఈ రోజులలో బాగా వాడుకలోకి వచ్చాయి. నకిలీ వస్తువులు చౌకగా కూడా ఉంటాయి. వాటి వాడకం, అమ్మకాలు కూడా ఎక్కువగానే కనబడుతుంది. నకిలీ బంగారు, వెండి ఆభరణాల దుకాణాలలో సందడి అధికంగానే ఉంటుంది. నకిలీ వజ్రాలు – ముత్యాలు కూడా బాగా అమ్ముడవుతాయి. నకిలీ పట్టు, నకిలీ దంతాలు కూడా బాగా మెరుస్తాయి. కల్తీ నెయ్యి దుకాణాలు వెల్లువెత్తాయి. నకిలీ తేనె చౌకగా ఎక్కడైనా దొరుకుతుంది. అయితే ఆ వస్తువులు ఎంత మెరుపులు మెరిసినా అసలు సిసలు వస్తువుల గౌరవాన్ని పొందజాలవు. అమ్మేటపుడు విలువ కూడా ఉండదు. ఆధ్యాత్మిక నకిలీ విధానం కూడా బాగా వాడుకలో ఉంది. అది కానుకలు, ముఖస్తుతులతో, ఎంతో కష్టపడి, వ్యక్తిత్వాన్ని పెంచుకొని సాధించవలసిన ప్రతిఫలాలను అందుకోవాలని చూస్తూ ఉంటుంది. సముచిత విలువకట్టకుండా ఏదైనా విలువైన వస్తువును ఇలాంటి



మోసంతోనే ఎలా పొందగలం? తీవ్రమైన కోరికలతో ఏ దేవి – దేవతల వెనుక ప్రాధేయపడుతూ తిరిగిన తరువాత కూడా ఒట్టి చేతులతో తిరిగి వచ్చినవారు విధి విధానాలలో ఏదో తప్పు జరిగిందని లేదా పూజా పారాయణలు వ్యర్థమని చెప్పడానికి నాస్తికుల లాగా ప్రతిక్రియను వ్యక్తం చేస్తారు. ముందుముందు ఎటువంటి లాభమూ ఉండదని అనిపించినపుడు ఆ ప్రక్రియను వదిలివేస్తారు లేదా అప్పుడప్పుడు అన్యమనస్కతతో దిగులుతో పాత పద్ధతినే అనుసరిస్తూ ఉంటారు.

ఆధ్యాత్మిక దర్శనం, స్వరూపం, ఉద్దేశ్యం మరియు ప్రయోగాల సంబంధంగా లోతుగా వెళ్ళి తెలుసుకునే ప్రయత్నం చేసి, పూర్తి విలువను కట్టి అసలు సిసలైన వస్తువులను పొందగలిగే నమ్మకం ఏర్పరచుకుంటే మంచిది. అపుడు ఈ సందర్భంగా ఎవరినీ ఎవరూ నిందించవలసిన అవసరం ఉండదు.

విశ్వశక్తి భాండాగారంలో అన్నింటికంటే ఉత్తమమైనది ఆత్మబలం అని చెప్పడం జరిగింది. దానిని ధనబలం, బుద్ధిబలం, శాస్త్ర బలం, అధికార బలం మొదలైన వాటితో పోల్చలేము. అవన్నీ దానిముందు చిన్నవిగానే ఉంటాయి. ఇతరులు చేయలేని పనులను ఆత్మబల సంపన్నులు చేసి చూపుతారు. శ్రమకు తగ్గ ఫలితం ఎటూ ఉంటుంది. అయితే దాని వెనుక ఆత్మబలం లేకపోతే అది చిచ్చుబుడ్డిలాగా తమాషా మాత్రంగానే మిగిలిపోతుంది. అసురులు అనేక సాధనల ఆధారంగా

---

అసురులు : ఇచ్చే అలవాటు లేనివారు

అనేక రకాల సిద్ధులు పొందారు. అయితే అవి ఎక్కువ కాలం నిలవనూ లేదు. సుఖ పరిణామాలనూ ఉత్పన్నం చేయలేదు. భస్మాసురుడు, మహిషాసురుడు, వృత్తాసురుడు, రావణుడు మొదలైన వారి సిద్ధులు చివరికి వారి మరియు వారి సంబంధీకుల వినాశనానికి, ఆపదలకే కారణమయ్యాయి. దీనికి విరుద్ధంగా ఆ దిశలో సదుద్దేశ్యంతో అడుగుముందుకు వేసినవారు కొద్దిపాటి సాధనలలో కూడా అత్యున్నతమైన, ప్రశంసనీయమైన విజయాలను పొందగలిగారు. బుద్ధుడు, గాంధీ, అరవిందుడు, రమణమహర్షి, రామకృష్ణ పరమహంస, చాణుక్యుడు, రామదాసు, వివేకానందుడు, దయానందుడు మొదలైన వారి సాధనలు వారిని మంచివారిగా తయారుచేయగలగడంతోపాటు వారి కర్తృత్వం అసాధారణ సమాజహిత సాధనకు కారణమయ్యాయి. ఋషుల పరంపర అంతా ఇలాంటిదే. వారు ఇప్పటికీ ఆకాశంలో నక్షత్రాలలాగా మెరుస్తూనే ఉంటారు. దానితోపాటు ఆ సమయంలో వారితో ఉన్నవారంతా కూడా సత్సంగం వలన వచ్చే లాభాలతో పూర్తి తృప్తిని పొందారు. అత్యున్నత వరాలను పొంది కృతకృత్యులయ్యారు.

భగవంతుని అనుగ్రహంతో చిన్న చిన్న సాధనలతోనే అసాధారణ ప్రయోజనాలు లభించాయి. హనుమంతుడు, అంగదుడు, నలుడు, నీలుడు, జాంబవంతుడు, భగీరథుడు, ప్రహ్లాదుడు, కుచేలుడు, విభీషణుడు మొదలైన వారి విజయాలు వారి స్వయం శక్తితో పొందగలిగేవి కావు. మనిషి యొక్క శ్రమకు కూడా గొప్పదనం



ఉన్నది . అయితే దానితో దైవీ అనుగ్రహరూపంలో ఆత్మబలం కూడా తోడైతే బంగారంలో సుగంధం కలిసినట్లవుతుంది. ఏసు జీవనం ఇందుకు ఉదాహరణగా మనముందు ఉన్నది. కుంతి, సావిత్రి, ద్రౌపది, సుకన్య, అరుంధతి మొదలైన మహిళలు కూడా తమ సాంసారిక అర్హతల కంటే ఆత్మిక శక్తుల సహాయంతోనే ఎక్కువ సాధించారు.

ఇరవై ఒకటవ శతాబ్దంలో మానవీయ పురుషార్ధము చాలా అవసరమవుతుంది. సత్యయుగం సాధువులు, బ్రాహ్మణులు, వానప్రస్థులు, సన్యాసుల లాగా అసంఖ్యాకులు ఆత్మోన్నతి సేవాసాధనాలలో నేడు బాగా కృషిచేయాలి. అయితే మానవీయ ఉరుకులు పరుగులతోనే ఇంతపెద్ద పని పూర్తిగా జరుగుతుందని భావించరాదు. మన చిన్న కుటుంబంలా కొద్దిపాటి పరిధిలోని వాద వివాదాలు, మనో మాలిన్యం లేదా లోక వ్యవహారాల తగాదాలు అదుపులో లేకపోతే 600 కోట్ల మనుషులలలో ప్రతి ఒక్కరి వెనుక దాగి ఉన్న అనేక దుష్ప్రవృత్తుల కుప్రచలనాలను కొద్దిమంది వ్యక్తుల కొద్దిపాటి ప్రణాళికలతో పోగొట్టగలం అని ఏవిధంగా ఆశించగలం. ఈ ప్రబల శ్రమ మరియు ప్రయోజనానికి వెనుక దైవీశక్తి అండ కూడా ఉండాలి. లేకపోతే మానవ పురుషార్ధము తమ తప్పులు, బలహీనతలు మరియు ప్రతికూల పరిస్థితుల కారణంగానే విజయానికి బదులు అపజయాన్ని పొందడం జరుగుతోంది.

## 5. ఆత్మబలంతో ఉదయించిన పరిష్కృత ప్రతిభ

**ఆత్మబల సంపాదన కష్టమైనది కాదు. చాలా సరళమైనది. అందుకోసం ఆత్మశోధన మరియు లోక కళ్యాణ క్రియాకలాపాలను జీవనచర్యంలో అంగంగా చేసుకుంటే చాలు. పని జరిగిపోతుంది. ఈ రెంటి ఆధారంగానే వ్యక్తిత్వం లో ప్రఖరత తీక్షణత చోటుచేసుకుంటారు. అదే జరిగితే దైవీ అనుగ్రహం సునాయాసంగానే వర్షిస్తుంది.** ఆత్మబలం తన లోపలి నుండే కావలసినంత పరిమాణంలో ఉదయిస్తుంది. గుహుడు, శబరి, ఉడుత, కోతులు, ఎలుగుబంట్లు, బాలురు లాంటి వారి భౌతిక సామర్థ్యం స్వల్పమే. కాని వారు తమలో దైవత్వాన్ని తగిన పరిమాణంలో పెంచుకోవడంతో వివేకవంతులయ్యారు. వీరి గురించి చరిత్రకారులు తరచు చర్చించుకుంటూ ఉంటారు. సుగ్రీవుని విజయానికి అతని సొంత బలమే కారణం కాదు. నర్సీమెహతా కావలసిన ధనాన్ని సొంత వ్యాపారంతోనే సంపాదించలేదు. అమృత్‌సర్ లోని స్వర్ణదేవాలయం ఎవరో ఒక ధనవంతుని నిర్మాణం కాదు. వీటి వెనుక దేవత్వ అదృశ్య సహకారం ఉన్నది. ధ్రువునికి బ్రహ్మాండ కేంద్రంగా తయారయ్యే శ్రేయస్సు అతని తపోబలం ఆధారంగానే సాధ్యమైంది. అగస్త్యుని సముద్రపానం, పరశురాముని గొడ్డలి ద్వారా లక్షలు, కోట్లాది మంది మస్తిష్క శుభ్రత (బ్రైన్ వాషింగ్ ). ఇవి ఎవరో వక్తల ధర్మోపదేశాల కంటే తక్కువని చెప్పలేము.

సత్యయుగం ఋషియుగము యొక్క ప్రత్యక్ష రూపం. అసురత్వ అభివృద్ధితోనే కలహయుగం – కలియుగం వచ్చిపడుతుంది. అత్యున్నత



ప్రతిభావంతుల పౌరుషం కార్య రంగంలోకి దిగినపుడు కేవలం కొంతమంది వ్యక్తులు లేదా కొంతమంది ప్రతిభావంతులనే కాక వాతావరణం మొత్తాన్ని మార్చివేస్తుంది. చాకలి వాని బట్టీలో వేసిన మురికి బట్టలు శుభ్రమై మెరుస్తుంటాయి. బట్టీలో తపింపచేసిన తరువాత మట్టితో కలిసిన పనికిమాలిన ఇనుము ఉక్కులాగా తయారై ఎన్నో ప్రయోజనాలను అందించే యంత్ర పరికరాలుగా తయారవుతుంది. ఆత్మశక్తిలోని ప్రఖరతను ఈ స్థాయికే చెందినదిగా చెప్పబడింది. నిరూపించబడింది.

21 వ శతాబ్దం నుండి ప్రారంభమయ్యే యుగ ఉద్యమం ప్రతిభావంతుల ద్వారానే జరుగుతుంది. అయితే ఫ్రాన్స్‌కు చెందిన ఒక కన్య జోన్ ఆఫ్ ఆర్క్ యుద్ధనైపుణ్యం ఏమీలేకపోయినా కూడా తమ దేశాన్ని పరాయి పాలన నుండి విముక్తం చేయడంలో విజయం సాధించినట్లు ఈ ఉద్యమంలో కూడా అలాంటి దివ్య చైతన్యం కలిసి ఉంటుంది. మహాత్మాగాంధీ, వినోబాభావే లాంటి వారు చేయగలిగినది వారు బారిస్టర్, మినిస్టర్, అధినేత మొదలైన వారుగా ఉండి ఉంటే చేయగలిగేవారా?

చంద్రగుప్తుడు విశ్వవిజయ పథకాన్ని విని తటపటాయిస్తున్నపుడు చాణక్యుడు ఇలా చెప్పాడు – "దాసీ పుత్రుడననే నీ మానసిక స్థితి నాకు తెలుసు. ఆ స్థితి నుండి పైకి లే. చాణక్యుని వరపుత్రుని లాంటి భూమికను పోషించు. విజయం సాధించే బాధ్యత నీది కాదు, నాది." శివాజీ తన సైనిక బలాన్ని చూసి ఇంత పెద్ద పోరాటాన్ని ఎలా పోరాడాలని సందేహపడుతున్నపుడు సమర్థ రామదాసు అతనికి భవానీ చేతుల మీదుగా అక్షయమైన కత్తిని ఇప్పించి "నీవు

ఛత్రపతివయ్యావు, పరాజయం అన్నమాటే ఆలోచనలలోకి రానివ్వద్దని చెప్పాడు. రామలక్ష్మణులను విశ్వామిత్రుడు యజ్ఞాన్ని రక్షించడానికి వెళ్ళేటపుడు యుద్ధంలో పోరాడి అసురత్వాన్ని అంతం చేసి రామరాజ్య రూపంలో సత్యయుగ పునరాగమనానన్ని సాధ్యం చేయగలగడానికి బల – అతిబల అనే నైపుణ్యాన్ని నేర్పడానికి తీసుకెళ్ళాడు. మహాభారత యుద్దంలో పోరాట సమయంలో అర్జునుడు తటపటాయించాడు. " నేను నా జీవితాన్ని ఎలాగైనా వెళ్ళబుచ్చగలను. ఓ కేశవా ! నీవు నన్ను ఈ ఘోర యుద్ధంలో ఎందుకు నియోగిస్తున్నావు"అని అడిగాడు. దానికి జవాబుగా భగవంతుడు ఒక్కటే చెప్పాడు. – " ఈ కౌరవులను నేను ముందే చంపి ఉంచాను. ఆ కీర్తి నీకు దక్కాలనుకుంటే ముందుకు రా. లేదంటే నీ సహకారం లేకపోయినా జరిగేది జరగకుండా ఆగదు. నష్టం నీకే జరుగుతుంది. కీర్తిని పోగొట్టుకుంటావు విజేత మరియు రాజసింహాసన రూపంలో లభించే గౌరవానికి కూడా దూరమవుతావు. " అర్జునుడు వాస్తవ స్థితిని అర్ధం చేసుకున్నాడు. " కరిష్యే వచనం తవ " అనగా "నీ ఆదేశాన్ని శిరసావహిస్తాను " అన్నాడు. ఇలాంటి సందిగ్ధావస్థలోనే హనుమంతుడు, అంగదుడు, నలుడు, నీలుడు మొదలైన వారంతా పడి ఉంటే తమ స్వశక్తి మీద ఏదో విధంగా జీవించి ఉండేవారు. కాని అనంత కాలం వరకు లభించే అక్షయ కీర్తికి దూరమయ్యేవారు. యుగనిర్మాణ కీర్తి ఎవరికి లభించినా దానివెనుక నూతనసృష్టి రచనలాంటి అత్యున్నత స్థాయి ప్రణాళికలను రచించి అందుకు కావలసిన సాధనాలను అవసరాలను అందించడానికి సంకల్పించిన ఆ ఈశ్వరీయ శక్తే పనిచేస్తుంది.



## 6. మానవీయ పురుషార్ధం-దైవీ శక్తుల యుగ్మం

కష్టాలను జయించే సాహసంలో ఈశ్వరుని అనుగ్రహమే ఉంటుంది. రాజకీయ, సామాజిక మరియు బౌద్ధిక విప్లవకారుల విజయాలు వారి సాహసంతోనే ముడిపడి ఉన్నాయి. దుస్సాహసం చేయగలవారిలో నెపోలియన్ లాంటివారు ముఖ్యులు. ఇంగ్లండ్ మీద వేగంగా జర్మనీ బాంబులు కురిపిస్తున్నపుడు దేశప్రజల మనసులను పరాజయ భావన ఆవరించింది. అపుడు ఆనాటి ప్రధానమంత్రి ' వి' ఫర్ విక్టరీ అనే నినాదాన్నిచ్చాడు. ఈ నినాదం ఇంటింటి మీద అతికించబడింది. ప్రజలలో చివరికి విజయం తమదే అన్న నూతన ఉత్సాహం జాగృతం చేయబడింది. దీనివల్ల జన జీవనంలో నూతన శక్తిని ఉదయించింది. వాటి ఆధారంగా ఉదయించిన పరాక్రమం అపజయం అంచున నిలబడిన ఇంగ్లాండ్‌ను విజేతగా నిలబెట్టింది. దుష్ప్రయోజనాల కోసం దోపిడీదారులు, హంతకులు కూడా సాహసాన్ని ప్రదర్శిస్తారు. అయితే ఉన్నత ఉద్దేశ్యాలకోసం సాహసం ఎప్పుడూ ఉదయించినా దాని వెనుక సాధనాల కొరత ఉన్నా కూడా అపజయాన్ని విజయంగా మార్చే ప్రచండ మనోబల ప్రవాహం ఉద్భవిస్తుంది. అలాంటి సత్సాహసం దైవీ శక్తియే అయి ఉంటుంది. క్షుద్రప్రాణులయితే

స్వార్థ సిద్ధికోసం పోరాడడం చూస్తుంటాము. వీధులలో కుక్కల పోరాటం ఎక్కడైనా చూడగలం.

'న భూతో న భవిష్యతి' - చారిత్రకం అని చెప్పగలిగే పరాక్రమాన్ని ప్రస్తుత యుగనిర్మాణం కోసం ప్రతిభావంతులంతా చూపాలి. ఎందుకంటే ఇంత విస్తారమైన రంగంలో ఇంత పెద్ద కష్టసాధ్యమైన పరివర్తనను తీసుకువచ్చే అవకాశం భూమిమీద లభించడం ఇదే మొదటిసారి. రాజులు, సామంతులు, తమ సైన్యం, ఆయుధాల శక్తితో పోరాడి గెలుస్తుంటారు. ఓడిపోతుంటారు. కానీ నేడు అత్యధిక రాజులు ప్రజల వికృత చింతన మరియు చరిత్ర ఒక పద్ధతిలోకి అలవాటుపడే ముందే ఉత్కృష్ట దిశలోకి మళ్ళించాలి. అందుకోసం శ్రేష్ఠులైన ప్రతిభావంతులు, సామూహికంగా ముందుకు వచ్చి బుద్ధుని ధర్మ చక్ర పరివర్తన లాంటి బాధ్యతను పోషించవలసిన అవకాశం ఇదే. దీనికి దైవీ వరాలు అవసరం. ఇది గనుక జరుగకపోతే వాతావరణ ప్రతికూలత అభివృద్ధిని నిరోధిస్తుంది. మరి ఇంత పెద్ద ఉద్యమంలో అయితే సాధన రహితులకు చిన్న చిన్న కష్టాలే ప్రగతి మార్గానికి అవరోధంగా నిలుస్తాయి. విరుద్ధ ఆపదలు ఎదురు నిలుస్తాయి. వెనుక నుండి వీచే గాలి కాలినడకను లేదా వాహనాన్ని వేగంతో నడుపుతుంది. అయితే ఎదురుగాలి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తుంది.



## 7. పాత్రతతో దైవీ అనుగ్రహ ప్రాప్తి

విశ్వమానవుని ఈ నవ నిర్మాణ భవిష్యత్తును సరికొత్త దిశలో లిఖించే ఈ యోగంలో దైవీశక్తి సహకారం ఖచ్చితంగా ఉంటుంది. ఇందుకోసం ఎవరూ ఎవరినీ యాచించవలసిన, బలవంతం చేయవలసిన, వేడుకొనవలసిన అవసరం లేదు. మన పాత్రతను అనుగుణంగా తయారుచేసుకొంటే చాలు. అన్ని వాటంతట అవే వచ్చి చేరతాయి. వర్షాకాలంలో ఆరు బయట ఉంచిన పాత్ర సునాయాసంగా నిండిపోతుంది. అయితే చిన్న గిన్నెలో నీరు కొద్దిగానే కనబడుతుంది. పెద్ద బక్కెట్ పూర్తిగా నిండి కనబడుతుంది. ఇది పాత్రత చమత్కారమే. లోతైన సరోవరం అంచు వరకు నిండుతుంది. కాని ఎత్తైన దిబ్బల మీద నీటి బిందువులు కూడా నిలవవు. వర్షాలలో సారవంతమైన భూమి పచ్చపచ్చని సొగసులను సంతరించుకుంటుంది. కాని చవిటి బంజరు నేలలు యధాతథంగా ఎండిపోయినట్లుంటాయి. నదులు సమతల ప్రదేశాల కంటే లోతుగా ఉంటాయి. అందువలన నీరు నలువైపుల నుండి వచ్చి అందులో నిండిపోయి ప్రవహిస్తుంది. ఇది పాత్రతే. దీని ఆధారంగానే స్కాలర్‌షిప్‌లు, పురస్కారాలు మొదలైనవి లభిస్తాయి. ఈ లాభాలు గప్పాలు కొట్టినంత

మాత్రాన లభించవు. ఎవరైనా అధికారి లంచం లేదా ముఖస్తుతికి ప్రసన్నుడై ఎవరికైనా అనుచితమైన పదవిని లేదా కానుకలను ప్రదానం చేస్తే అతని న్యాయనిష్ఠమీద కర్తవ్య పాలన బాధ్యత నిర్వర్తించలేదనే ఆక్షేపణ ఉంటుంది. ఆ కారణంగా మనసు పీకుతూ ఉంటుంది. ఇది శాశ్వత నియమం. కనుకనే ఇది భగవంతునికి కూడా వర్తిస్తుంది.

పాత్రత ఆర్జించిన తరువాత ఏ ఇతర ప్రయత్నాలు, సిఫారసులు లేకుండానే అర్హతకు తగిన పదవి లభిస్తూ ఉంటుంది. కనుకనే దైవీశక్తుల అవతరణకు మొట్టమొదటి షరతు సాధకుని పాత్రత, పవిత్రత మరియు ప్రామాణికత. సర్వత్రా ఇదే కోరబడుచున్నది. ఎందుకంటే యుక్తవయసు రాగానే పోషకులు సరియైన జోడీని వెదకడానికి పరుగులు తీస్తుంటారు. కాని ఎవరైనా అనర్హులు ఇరుగుపొరుగున ఉన్నా వారి వైపు కన్నెత్తి కూడా చూడరు. ముఖస్తుతి సిఫారసు మరియు సందేశాలు వచ్చినా కూడా పట్టించుకోరు. ఆధ్యాత్మిక సిద్ధులు ఈశ్వరుని పుత్రికలు. వారిని పొందడానికి వ్యక్తులు ఆంతరంగికంగానూ, బాహ్యంగానూ సర్వసుందరంగా తయారుకావాలి. ఇదే పాత్రతకు నిర్వచనం.



## 8. ప్రామాణికతకు జనని ఔదార్యం

అత్యంత అవసరమైన రెండవ సద్గుణం ఔదార్యం లేక ఉదారత ఎవరి అంతరాళాల్లో కరుణ, మమత, సేవ – సహకారాల కోమలత్వం ఉంటుందో వారే ఇతరులను కూడా క్రూరత్వం నుండి విరక్తులను చేయగలరు. ఇతరుల మీద దయను చూపించేవారికే ఈశ్వరుని దయ లభిస్తుంది. క్రూరుల కాఠిన్యం మరియు స్వార్థాన్ని చూసి వారి మీద ఇరుగుపొరుగు వారు మొదలుకొని భగవంతుని వరకు దయ నశిస్తుంది. రాక్షసుల క్రూరత్వం, అనైతికత సుప్రసిద్ధం. అందువలననే వారి అంతం కూడా దాని వల్లనే, క్రూరత్వం ద్వారానే జరుగుతుంది. రాక్షసుల వధ గురించి కథలు ఈ సత్యాన్ని వివరించడానికే ఉద్దేశించబడి ఉంటాయి.

ఆత్మిక పరిష్కారము మరియు సత్ప్రవృత్తి సంవర్ధనల ఔదార్యం జాగృతం కావడమే పూజా – పారాయణల ఉద్దేశ్యం. భావాలు మరియు క్రియలతో ఈ రెండింటి సాధన జరుగుతూ ఉంటే వాటి సముచిత లాభం లభిస్తుందని భావించాలి. సద్భావనల వికాస–పరిష్కారముల మీద వాటి ప్రభావం ఏమీ పడనపుడు క్రియా కలాపాల అంధ అనుసరణ జరుగుచున్నదని, వాటి ఆధారంగా ఆత్మవంచనకు పాల్పడుతున్నామని భావించాలి. ప్రస్తుతం ఇలాంటి క్రీడలే ప్రచలనంలో ఉన్నాయి. ప్రజలు దేవీ దేవతలను దోచుకోవడానికి చిత్ర విచిత్ర వేషాలు వేస్తూ పెద్దపెద్ద కోరికలు తీరాలని నిరీక్షిస్తున్నారు. దేవతలు అంత మూర్ఖులు కారు.

---

రాక్షసులు : నిష్ఠురులు, కఠోర హృదయులు, స్వార్థ సిద్ధి కొరకు ఏమైనా చేయగలరు

హీన స్థితిలో ఉన్న వ్యక్తులే చిన్న చిన్న కానుకలు, పురాణ శ్రవణాలతో ఉబ్బి పోతారు. కాని దేవతలు వాస్తవికతను అంచనా వేయడంలో ప్రవీణులు. అంతేగాక దేవతలు చిన్న చిన్న కానుకల కోసం కళ్ళింత చేసుకొని ఎదురుచూడరు. అడిగిన దానిని ఉచితంగా వెదజల్లేంత వారు కూడా కాదు. ఈ కారణంగానే మొక్కుబడిగా పూజా వ్రతాల సరంజామాను జోడించేవారిలో ఎక్కువమంది నిరాశకు గురవుతూ ఉంటారు. మొదట లాటరీ దొరికినంత ఉత్సాహంగా ఉంటుంది. ప్రామాణికత అనే పరీక్షకు గురైనపుడు అదంతా నిరర్ధకమౌతుంది. ఆస్తికత పట్ల సందేహాలు, నిరసనలు పెరగడానికి ఒక పెద్ద కారణం ప్రజలు తక్కువ ఖరీదుకు ఎక్కువ విలువైన వస్తువులు పొందాలని ఆశపడడం, ఆ ఆశ నిరాశ అవుతూనే అదంతా తప్పుల తడికగా కనబడుతుంది. ఒక్కోసారి దేవతలకు, ఇంకొకసారి సాధనకు మరియు తమ భాగ్యానికి, దోషాన్ని ఆపాదించుకొని భవిష్యత్తుపట్ల అనాస్థాపరులు గానే ఉంటారు.

మనం నిజాన్ని తెలుసుకోవాలి. ప్రామాణికతను పరీక్షించిన తరువాతే ఎవరైనా పెద్దపనిని, బాధ్యతను లేదా అధికారాన్ని కట్టబెడతారు. ఈశ్వర దర్బారులో కూడా ఇదే నియమం. అక్కడ సాధన అంటే జీవనచర్య ప్రతిక్షణంలో ఆదర్శవాదం మరియు ప్రామాణికత కలగలసి ఉండాలి. ఈ విషయంలో చురుకుగా ఉన్నవారికి ప్రతి స్వర్ణకారుని తరహాలో గౌరవపూర్వకంగా ఉచిత బహుమతి లభిస్తుంది. అయితే ఇత్తడిని బంగారమని అమ్మకానికి తిరిగేవారు ప్రతిచోటా చీవాట్లు తింటారు.

చిన్నపిల్లలు లేచి నిలబడడం, చిన్న చిన్నగా అడుగులు వేయడానికి మూడుకాళ్ళ బండిని చేతికి ఆసరాగా ఇస్తాము. పిల్లలు తమ కాళ్ళమీద



తామే నిలబడాలి. అయితే ఆ బండి సహాయంతో పని సులువవుతుంది. సరిగ్గా ఇదే విధంగా పూజార్చనలు మనిషి వ్యక్తిత్వాన్ని ప్రామాణికంగా తయారుచేయడానికి మాత్రమే చేయాలి. అన్యధా లోపల చౌకబారుతనం ఆవరించియుంటే దానిని సజీవమైన సాధన అని, అది సరియైన రీతిలో సాగలేదని చెప్పాలి.

ఔదార్యం కూడా ఈశ్వర భక్తిలో అవిచ్ఛిన్న అంగం. పిసినిగొట్టుతనం, క్రూరత్వం మరియు స్వార్ధం భక్తికి ఏ మాత్రం పనికి రావు. సాధువులు, భక్త జనులు ఇందువలననే ధనికులుగా ఉండరు. లభించిన దానిలో అతి తక్కువ తమకోసం వినియోగించుకొని మిగిలిన దానిని ఆనందంగా పరమార్ధ ప్రయోజనాల కోసం వెచ్చిస్తారు. ఈ ఉదారత వారిలో దైవీ ఔదార్యాన్ని ఆహ్వానిస్తుంది. దానిని అధిక పరిమాణంలో లాక్కొచ్చి ముందు నిలుపుతుంది. మేఘాలు ఎంతో ఔదార్యంగా వర్షిస్తాయి. సముద్రం వాటి భాండాగారాన్ని ఖాళీగా ఉంచననే ప్రతిజ్ఞను నిలబెట్టుకుంటూ ఉంటుంది. నదులు భూమి మీది ప్రాణుల దాహాన్ని తీరుస్తాయి. వాటిలో నీరు తగ్గితే ఆ బాధ్యతను హిమాలయాలలో కరిగే మంచు స్వీకరిస్తుంది. చెట్లు ఉచితంగానే పళ్ళను ఇస్తాయి. తిరిగి కొత్త పంట ఎటువంటి మూల్యం లేకుండానే ఇస్తుంది. గోవు పాలను ఇస్తుంది . అందువల్ల స్తనాలు ఖాళీ అవవు. ఉదయాన్నే ఖాళీ అయిన స్తనాలు సాయంత్రానికి మళ్ళీ పాలతో నిండిపోతాయి. భూమి మరల మరల ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తుంది. అది అనాది కాలం వరకు అలాగే ఉంటుంది. ఎవరి చింతన, వ్యవహారంలో ఉదార సేవా – భావనలు ఎంత ఎక్కువగా ఉంటాయో వారికి సమాజంలో గౌరవ పూరక సహకారం మరియు ఈశ్వరుని వరాలు అదే అనుపాతంలో నిరంతరం లభిస్తూ ఉంటాయి.

## 9. జీవన సాధన - ఈశ్వర ఉపాసన

ఆస్తికత లేదా ఆధ్యాత్మిక క్రియలు కూడా సముచితమైనవే. వాటి ద్వారా అభీష్ట ప్రయోజనాలు సాధించుకోవడం సౌకర్యంగాను, సరళంగాను ఉంటుంది. అయితే పూజా పారాయణల ప్రక్రియ పూర్తికాగానే ఆధ్యాత్మికతతో కలిసియున్న ఫలశ్రుతులు, శక్తులు లభిస్తాయని ఆశించరాదు. ఇది కేవలం సంకేత సూచన మాత్రమే. అవి మైలురాయి లాగా ఏ మార్గంలో వెళ్ళాలి అనేది మాత్రమే తెలియజేస్తాయి.

సాధన ప్రయోజనం –" జీవన సాధన." అనగా తనపట్ల కఠినంగా ఉండడం ఇతరుల పట్ల ఉదారంగా ఉండడం. కాఠిన్యం అంటే – సంయమనం– క్రమశిక్షణను కఠోరంగా పాటించడం. ఇంద్రియ సంయమనం, అర్థ సంయమనం మరియు ఆలోచనా సంయమనాలు సాధనకు మూడు చరణాలు. వీటినే తత్పరత అని కూడా పిలువవచ్చు. ఇందుకోసం దుబారా ఖర్చును కఠినంగా నియంత్రించుకోవాలి. సమయం, శ్రమ, చింతన(ఆలోచనలు), సాధనాలు మొదలైన వాటిని పొదుపు చేసుకోవచ్చు. వాటిని మనస్ఫూర్తిగా ఆపవచ్చు. దానితోపాటు వాటిని సత్ప్రయోజనాల కోసం శ్రేష్ఠమైన రీతిలో ఎలా సద్వినియోగం చేసుకోవాలి అన్న విషయం మీద కూడా దృష్టి నిలపాలి. ఇది సాధించగలిగితే వాస్తవిక సంయమన సాధనా తపస్సు సరియైన దిశలో – సరియైన రీతిలో జరుగుచున్నదని దాని సద్వినియోగం కూడా అత్యున్నత ఫలితాలనిచ్చే తీరుతుందని భావించవచ్చు.

పూజార్చనలు ప్రతీకలు మాత్రమే. వాస్తవిక ఉపాసనా స్వరూపం



ఎలా ఉండాలి? దానిలో ఉండవలసిన ఉద్దేశ్యాలు క్రియలు ఏమిటి? **అనేది అవి తెలియజేస్తాయి. దేవతల ముందు దీపం వెలిగించడం అంటే దీపంలాగా వెలుగుతూ సాధారణ ప్రజలకు వెలుగును ప్రసాదించడం అనే విషయాన్ని హృదయంగమం చేసుకోవాలి. పుష్పాలు వేయడం అంటే జీవనక్రమాన్ని సర్వాంగ సుందరంగా, కోమలంగా, సుశోభితంగా ఉంచుకోవడంలో ఎటువంటి లోటు కనబడకూడదు. అక్షతలు సమర్పించడంలో మన కార్యాలలో ఒక నియమిత అంశదానాన్ని పరమార్థ ప్రయోజనాల కోసం వెచ్చిస్తూ ఉండాలనే అర్థాన్ని తీసుకోవాలి. చందనం పూయడంలోని అర్థం మన ప్రాంతంలో మన విశిష్ఠత సుగంధంగా తయారై అధికంగా వ్యాపించాలి. నైవేద్యంలోని తాత్పర్యం మన స్వభావంలోను, వ్యవహారంలోను మాధుర్యం నిండియుండాలి. జప ఉద్దేశ్యం మనోక్షేత్రంలో నిర్ధారిత ప్రకాశం పరిపూర్ణంగా వికసింపజేసుకునేందుకు నిరంతర ప్రయత్నం. ధ్యానం అనగా – మనసును లక్ష్యం మీద అచంచల భావంతో కేంద్రీకరించడం. ప్రాణాయామ ప్రయోజనం మనల్ని మనం అన్ని విధాలా ప్రాణవంతంగా, ప్రచండంగా మరియు ప్రతిభావంతులుగా తయారుచేసుకోవడం. జీవన చర్యను బాహ్యంగాను మరియు ఆంతరంగికంగాను మానవీయ గౌరవానికి అనుగుణంగా మలుచుకుంటూ ఉండాలి. కషాయ – కల్మషాల దోష దుర్గుణాలు ఎక్కడ దాగి ఉన్నా వాటిని నిరాకరిస్తూ ఉండాలి. సాధనా విజ్ఞాన తత్వదర్శనం అంతా వీటిమీదే కేంద్రీకృతమై ఉంది. మనిషి ఎంత నిర్మలంగా ఉంటే అంతే తత్పరతతో ఆత్మ దర్పణంలో ఈశ్వరుని**

**రూపం కనిపించడం ప్రారంభిస్తుంది. దీనినే నిద్రావస్థ జాగృతిలోకి పరివర్తన చెందడం అంటారు. ఆత్మజ్ఞానం వలన వచ్చే ప్రయోజనాలు లేదా ఆత్మ సాక్షాత్కారం కూడా ఇదే. ఈ దిశగా ఎవరు ఎంత సాధించగలిగితే వారిని అదే స్థాయికి వికసించిన సిద్ధపురుషులు లేదా మహామానవులుగా భావించాలి.**

నడవడానికి రోడ్డు సహాయపడుతుంది. కాని దానిని దాటడానికి కాళ్ళే శ్రమపడాలి. భజన – పూజ ఒకరకమైన జలస్నానం. దీని ద్వారా శరీరం మీద పేరుకుపోయిన మాలిన్యం దూరమవుతుంది. ఇది అవసరమే కాని సమగ్రం కాదు. జీవించడానికి అన్నం – నీళ్ళు, నిద్ర – జాగరణ మొదలైనవి కూడా అవసరమే. పూజ – అర్చనల మహత్మ్యాన్ని అర్థం చేసుకోవాలి. వాటిని నియమిత రూపంలో ఆచరిస్తూ ఉండాలి. కాని ఆత్మిక ప్రగతిలో పాత్రత మరియు ప్రామాణికతలను ఉపేక్షించకూడదు. క్రియాకలాపాలే అన్ని ఆధ్యాత్మిక ప్రయోజనాలను పూర్తిచేస్తాయని ఆలోచించడం తప్పు. శ్రేష్ఠత్వాన్ని, మహత్మ్యాన్ని పరీక్షించి తెలుసుకోవాలి. సామాన్య ప్రజల కంటే అతనిలో వ్యక్తిత్వం, చింతన, చరిత్ర మరియు వ్యవహారంలో ఉత్కృష్టత ఎంత అధికంగా ఉందో తెలుసుకోవాలి. బంగారంలోని నాణ్యతను పరిశీలించడానికి దానిని అగ్నిలో తపింపజేస్తాము. అప్పుడే దాని నాణ్యతలో లోపం ఉందో లేదో తెలుస్తుంది. ఇదేవిధంగా సత్ప్రవృత్తి సంవర్ధన లాంటి లోక కళ్యాణ కార్యాలలో ఎవరు ఎంత సహకారం అందిస్తున్నారో కూడా గమనించాలి. ఇప్పటివరకు మహామానవులు మరియు ఈశ్వర భక్తులు ఈ రెండు లక్షణాలే కారణం. వారంతా ఈ రెండు చరణాలను, క్రమబద్ధంగా ఆచరిస్తూ అత్యున్నత లక్ష్యాలకు చేరుకోగలిగారు.



ఇతరలెవరికైనా దీనిని మించిన మార్గం మరొకటి లేదు. జీవన స్థాయిలో ప్రామాణికత తగ్గించుకొని సార్థకమైన ప్రగతిని సాధించగలిగే దగ్గరి దారి ఏదీ లేదు.

చతురతతో గారడీ వాడి లాగా చమత్కారాలు చూపించి దర్శకులను సమ్మోహితులను చేయవచ్చు. అవినీతితో అప్పుడప్పుడు కొన్ని విజయాలూ సాధించవచ్చు. కాని గారడీవాడు చేతులలో ఆవాలయితే పెట్టగలడు . కాని దాని నుండి నూనెతీయడం మరియు లాభాలు పొందడం ఇంతవరకు ఎవరూ చూడలేదు. నీటి బుడగలు కొద్దిసేపే ఎగిరిపడుతుంటాయి. తరువాత తమ అస్తిత్వాన్ని పూర్తిగా పోగొట్టుకుంటాయి.

ఖనిజాల గనులు ఎక్కడ ఉంటే అక్కడ తమ సజాతీయ అణువులను నెమ్మది నెమ్మదిగా లాక్కొని ఏకత్రితం చేస్తూ ఉంటాయి. వాటి నిరంతర విస్తరణ ఈ విధంగానే జరుగుతుంది. వృక్షాలు దట్టంగా ఉన్నచోట అక్కడి పచ్చదనం ఆకాశంలోని మేఘాలను ఆకర్షించి ఆ ప్రాంతంలో వర్షింపజేస్తాయి. వికసించిన పువ్వుల మీద తేనెటీగలు ఎక్కడెక్కడి నుండో ఎగిరివచ్చి వాలుతాయి. ఇదే విధంగా ప్రామాణికత మరియు ఔదార్యాలు ఎక్కడ ఎక్కువగా ఉంటాయో అక్కడ అయస్కాంత భూమికను నిర్వర్తిస్తాయి. అఖిల బ్రహ్మాండంలో నుంచి తమ జాతి చైతన్యాన్ని ఆకర్షించి ధారణ చేస్తాయి. ఇదేవిధంగా ఈశ్వరీయ అంశ మనుష్యుల కంటే ప్రాణవంతులలో అధికంగా చూడవచ్చు. సామాన్య ప్రాణాన్ని మహా ప్రాణంలోకి మార్చడమే ఈశ్వర ఉపాసన ఉద్దేశ్యం. ఇది ఫలిస్తేనే మనిషిని మహనీయునిగా, నరుడిని నారాయణుడిగా తయారుచేసే అవకాశం లభిస్తుంది.

## 10. ప్రచండ ప్రతిభకు ఉద్గమస్థానం

మనిషి ఏవిధంగా దేనినైనా సంపాదించడానికి సమర్ధుడై ఉంటాడో అదేవిధంగా దానిని సద్వినియోగం చేయడంలో లేదా దుర్వినియోగం చేయడంలో అతని ఇష్టాయిష్టాలు ఆధారపడి ఉంటాయి. కర్మఫలాన్ని నియంత (ఈశ్వరుడు) ఖచ్చితంగా తనతోనే ఉంచుకున్నాడు. అయినా కూడా మనిషి తన కర్తవ్య నిర్వహణ తన ఇష్టానుసారం చేయడానికి స్వతంత్రుడు. తను ఆర్జించిన ప్రాణశక్తికి కూడా ఇదే వర్తిస్తుంది. దైత్యులు భౌతిక శక్తులలాగే ఆత్మిక శక్తులను కూడా దుర్వినియోగం చేశారు. తాంత్రికులు, కాపాలికులు, అఘోరీలు మొదలైన వారు ఇలాంటి ఉద్ధండ ప్రయోగాలే చేస్తూ ఉంటారు.

ప్రాణశక్తిని భౌతిక లాభాల కోసం కూడా ప్రయోగించవచ్చు. సాహసవంతులు సామాన్య పరిస్థితులలో పుట్టినాకూడా తమకు కావలసిన వాతావరణాన్ని సృష్టించుకుంటారు. తాము కోరుకున్న రంగంలో అభివృద్ధిని సాధించి తమ కార్యనైపుణ్యాన్ని చాటుకుంటారు. ధనవంతులు, బలవంతులు, పండితులు, కళాకారులు, కుతూహలంతో, తన్మయత్వంతో, నైపుణ్యంతో, జాగరూకతతో తాముకోరుకున్న విజయాలను సాధిస్తారు. కాని అశక్తులైన వ్యక్తులు ఏవిధంగా తమ జీవితాన్ని నడుపుకోగలరు ? అనేకసార్లు అనేకానేక కష్టాలు, ఆపదలు ఎదురయ్యే జంజాటంలో చిక్కుకుంటూ ఉంటారు. అజాగ్రత్త, వ్యవహారాలలో నైపుణ్యం లేనివారు తరచుగా లోక వ్యవహారాలలో కూడా ఎన్నో తప్పులు చేస్తూ ఉంటారు. ఈ తప్పుల కారణంగా



విజయాలు, సమృద్ధి సంపాదించడం మాట అటుంచితే కనీసం ప్రశాంతంగా తమ రోజులు కూడా గడపలేరు.

భౌతిక రంగంలో తమ జీవనీశక్తిని సరియైన రీతిలో వినియోగించుకునేవారంతా అభీష్ట విజయాల దిశగా ముందుకు సాగుతారు. సంపన్నులు ప్రగతిశీల విజయాలకు అధినేతలుగా పిలువబడతారు. అప్పుడప్పుడు అలాంటివారు తమ జిత్తులను కూడా ప్రదర్శిస్తుంటారు. కాని ప్రాణశక్తి లేకుండా ఎవరూ కూడా ఉన్నత శీలురని పిలువబడే స్థితికి చేరజాలరనేది సునిశ్చితం.

అశక్తులు - శ్రామికులు ఈ రెండు రకాల వారే ప్రజలలో ఉంటారు. వారినే దరిద్రులు-ధనవంతులు లేదా పరాజయులు -విజయులు అని కూడా చెప్పవచ్చు. కాని వీరందరికి మించిన స్థితిగల జాతి మరొకటున్నది. వారిని దేవమానవులుగా పిలిచి ప్రశంసిస్తాము. ప్రతిభావంతులు తగిన విజయాలను సాధిస్తారు. వాటిని దుర్వినియోగం చేసి అపకీర్తిని ఎందుకు పొందాలి? ఎవరైతే తమ గుణ- కర్మ, స్వభావాలను సక్రమంగా వినియోగించుకుంటారో లేదా సంస్కారవంతంగా ఉంచుకుంటారో వారికి ఆత్మ సంతోషం, సమాజ గౌరవం, దైవీ అనుగ్రహం మూడూ సురక్షితంగా ఉంటాయి. రోజురోజుకు సమున్నతంగా తయారవుతూ ఉంటారు. నిజానికి వ్యక్తిత్వ సంస్కరణ, ఉదాత్తతే యోగాభ్యాసము. ఈ యోగాభ్యాసం లోక - పరలోకాల అభీష్ట విజయాలను అందించే గొప్ప ప్రక్రియ అని చెప్పబడింది. ప్రఖర ప్రతిభకు పుట్టిల్లు పరమేశ్వరుడు. ఆయనను

సత్ప్రవృత్తుల సమూహం అని కూడా చెప్పవచ్చు. మానవ జీవనంలో ఆ ఉదార ఆదర్శవాదం ఉత్కృష్ట రూపంలో అవతరిస్తుంది. ఈ ఆంతరిక శ్రేష్ఠత్వ సముపార్జన మరియు అభివృద్ధియే పూజా – ఉపాసనల కర్మకాండలన్నింటి ఉద్దేశ్యము.

యంత్రాలలో విద్యుత్తు ప్రవాహం మందగించినపుడు వాటి చలనం నెమ్మదిగా ఉంటుంది. విద్యుత్ ప్రవాహం పెరిగేకొలది శక్తిని పొంది వేగం పుంజుకుంటాయి. ఏదోవిధంగా తమ జీవన చర్యను నడుపుకునే చైతన్యం ప్రాణులలో ఉంటుంది. ఇది జన్మతః లభిస్తుంది. అయితే అది ఎక్కువ అవసరం అయినపుడు యోగం మరియు తపస్సాధన చేస్తారు. ఈ రెండింటి తాత్పర్యం ప్రతిభ, సేవాసాధన సరళంగా చేసుకోవడమే.

యోగదర్శన అష్టాంగ సాధనలో మొట్టమొదటగా వచ్చేది యమ నియమాలు. ఇవి అంతరంగ మరియు బహిరంగ సువ్యవస్థ యొక్క రెండు రూపాలు. ఈ దిశగా ఎవరు ఎంత ప్రగతి సాధిస్తే వారు అంత ఆత్మిక ప్రగతిని హస్తగతం చేసుకున్నారని, వారి శక్తి ఆ స్థాయికి రాటుదేలిందని భావించవచ్చు. దీనిని మహామానవులు సాధించే రిద్ధులు– సిద్ధులతో పోల్చవచ్చు. వ్యక్తియొక్క పశుప్రవృత్తి నశించి దైవీ సంపదలు పెరిగే క్రమం క్రమబద్ధంగా జరుగుతూ ఉండాలి. ఈ ఒక్క ప్రయోజనం కోసమే సమస్త ఉపాసనాత్మక కర్మకాండలన్నీ రచించబడ్డాయి. అసలు ఉద్దేశ్యాన్ని విస్మరించి కేవలం పూజా క్రియాకృత్యాలే అంతా అనుకుంటే అవి చిహ్నాపూజల నిర్జీవ



క్రియలుగానే లెక్కించబడతాయి. అంతటితోనే పెద్ద పెద్ద ప్రయోజనాలు ఆశించేవారు నిరాశకు గురికావలసిందే.

సమర్థ పక్షుల నేతృత్వంలో అనేక చిన్నచిన్న పక్షులు ఎగురుతూ ఉంటాయి. బలిష్ఠమైన మృగ పరివారంలో కలవడానికి ఆ జాతికి చెందిన అనేక ప్రాణులు వచ్చి చేరుతూ ఉంటాయి. చీమలు పంక్తిబద్ధంగా వెళ్తూ ఉంటాయి. బలిష్ఠమైన ఆత్మబలంతో దైవీశక్తుల అవతరణ జరుగుతూ ఉంటుంది. సాధకుడు క్రమంగా అధిక సిద్ధుల స్థాయికి చేరుకుంటాడు. తద్వారా సామాన్య మానవుడు అసాధ్యం అనుకునే గొప్ప ప్రయోజనాల సాధన మరియు గౌరవాస్పద కార్యాలు చేయగలుగుతాడు.

పెద్దపెద్ద ప్రయోజనాలను సాధించడానికి రెండు క్షేత్రాలలో పని చేయాలి. ఒకటి మన స్వంత బలహీనతలను తొలగించుకోవడం. అది ఉండడం వలన మనిషిలో సగం లేదా నాల్గవ వంతు శక్తే మిగులుతుంది. అత్యధిక భాగం స్వంత బలహీనతల రంధ్రాల నుండి జారిపోతుంది. తమ స్వంత సమస్యలనే పరిష్కరించుకోలేనివారు పెద్ద పెద్ద కార్యాలకు కావలసిన సరంజామాను ఎలా సమకూర్చుకోగలరు? ఆకలితో అల్లాడేవ్యక్తి ఏవిధంగాను జీవించలేడు. ఇదేవిధంగా దుర్గుణాలు గల వ్యక్తి ఎన్ని సమస్యలు సృష్టించుకుంటాడంటే వాటిని పరిష్కరించుకోవడం కోసం లభించిన అర్హతలలో అధిక భాగాన్ని పోగొట్టుకున్నా ఇతర గొప్ప కార్యాలను సాధించడానికి సామర్థ్యం కొంతైనా మిగిలి ఉంటుందా అనేది

సందేహాస్పదమే.

జోలపాట పాడి పిల్లలను నిద్రపుచ్చుతాము. ఊయలలో ఊగే పిల్లలు కూడా త్వరగా నిద్రపోతారు. ఏడుస్తున్న పిల్లలకు నల్లమందు నాకించి మత్తుమందులో పడవేస్తుంటారు. ఇదేవిధంగా చెడుసావాసాలు, దుర్వ్యసనాలలో సోమరులుగా, నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిని పనికిమాలినవారుగా, సగం చచ్చిన వారిగానే పరిగణించవలసి వస్తుంది. అలాంటివారు అడుగడుగునా తప్పులే చేస్తూ చెడు మార్గంలోనే నడుస్తూ ఉంటారు. లభించిన ప్రయోజనాలను ఇలాంటివారే దుర్వినియోగం చేసుకొని దెబ్బ తింటూ ఉంటారు. కాని ఎవరైతే అనౌచిత్య ప్రమాదాలను అర్థం చేసుకుంటారో వారికి ఆత్మక్రమశిక్షణ కష్టం అనిపించదు. వీరికి ఈ మార్గంలో అనుభవించే కష్టాలు చెడు మార్గములో వెళ్ళేవారు ఎదుర్కొనే కష్టాల కంటే చాలా తేలికగా అనిపిస్తాయి. స్వార్థంతో తాత్కాలిక ప్రయోజనాల వ్యామోహంలో నిరంతరం పతన, పరాభవాలను ఎదుర్కొనే వారికి ఎదురయ్యే దుష్పరిణామాలు వీరికి ఎదురుకావు.

ప్రతి గొప్ప కార్యానికీ ప్రతిభావంతమైన వ్యక్తిత్వం కావాలి. అజాగ్రత్త, అసంబద్ధతలు గలవారు ఏమీ చేయకపోగా అధిక హానికి కారణమవుతారు. ఎక్కడా అలాంటివారి అవసరం ఉండదు. వారి వల్ల ఉపయోగమూ లేదు. వారికి విలువా ఉండదు. అలాంటి స్థితిలో వారు ఎక్కడికక్కడ ఎదురుదెబ్బలు తింటూనే ఉంటారు. వీరికి విరుద్ధంగా, పూర్తి మనోయోగంతో జాగరూకులైన వారు పనిని ప్రతిష్ఠాత్మకంగా మారుస్తారు. ఇలాంటివారికే పెద్దరికం లభిస్తుంది.



ఇలాంటివారే గొప్ప కార్యాలు చేయడం చూస్తూ ఉంటాము. గొప్పదనం వీరికే ఆపాదించబడుతుంది. సాధనాలు కేవలం సహాయపడతాయి. వాస్తవానికి మనిషి యొక్క శక్తి సామర్థ్యాలు, దక్షతలు అతని పదునైన గుణ – కర్మ స్వభావాల మీద ఆధారపడి ఉంటాయి.

ఆధ్యాత్మికత అంటే గారడీ కాదు. ఆకాశం నుండి ఊడిపడే వరాలూ, అనుదానాలు కాదు. ముఖస్తుతి చేసేవారి పట్ల తృప్తి, ఉపేక్షించే వారిపట్ల ఆక్రోశం వెళ్ళగక్కే లావాదేవీలు దేవీ – దేవతలకు లేవు. నిజానికి దైవత్వం అనేది ఒక విశేషమైన ఆత్మ జాగరణ స్థితి. అందులో నిద్రిస్తున్న వర్చస్సును ప్రయత్నపూర్వకంగా ఉపయోగించుకుంటాము. ఆ సత్ప్రయోజనాల ద్వారా లాభాన్ని పొందుతాము.

భగవంతుడు శేషశయ్యమీద నిద్రిస్తుంటాడని చెబుతారు. కుసంస్కారుల భగవంతుడు, వారి అసభ్యకరమైన కుప్పిగంతులతో కలత చెంది కళ్ళుమూసుకుని ఈ విధంగానే తన ప్రాణాలు రక్షించుకుంటాడు. కాని మంచివారు ఆయన సహాయంతోనే కష్టాలనుండి బయటపడతారు. వారికోసం ద్రౌపది, గజరాజులకు లాగే ఆయన కష్టనివారణాశక్తి వరిగెత్తుకుంటూ వస్తుంది. శక్తిని పొందాలనుకునేవారికి కుచేలుడు, నర్సీ, విభీషణుడు లేదా సుగ్రీవులలాగా అయాచిత వైభవం కూడా కావలసిన పరిమాణంలో హస్తగతమవుతుంది.

ప్రపంచంలో అన్నింటికంటే సామర్థ్యం గలది ఇచ్ఛాశక్తి. సాహసంతో

కూడిన సంకల్పబలానికి మించిన బలిష్ఠమైన శక్తి ప్రపంచంలో మరేదీలేదు. దీనిని ఆర్జిస్తూ ఉండడమే వాస్తవిక జీవన లక్ష్యం. ఎందుకంటే స్వర్గం–ముక్తి లాంటి ఆధ్యాత్మిక మరియు రిద్ధులు– సిద్ధులు లాంటి భౌతిక లాభాలు దీనిద్వారానే పొందడం జరుగుతూ ఉంటుంది.

సొంతభారాన్ని మోయడం కూడా సాధారణంగా కఠిన కార్యంగా గుర్తించబడుతుంది. మరి అనేకమంది భారాన్ని మోస్తూ వారిని పైకిలేపి ముందుకు తీసుకువెళ్ళే లక్ష్యాన్ని సాధించాలంటే ఇంకా ఎక్కువ కష్టపడాలి. అయితే ఈ కష్టం లేదా అసమర్థత మనలో సామర్థ్యం తక్కువగా ఉన్నంతవరకే ఉంటాయి. సామర్థ్యం ఎక్కువయ్యే కొలది బలిష్ఠమైన క్రేనులు పట్టాలు తప్పిన రైలు పెట్టెలను యథాస్థానంలో నిలబెట్టి పరిగెత్తించే మంచి స్థితికి తీసుకువచ్చినట్లే

అనేకుల భారాన్ని మోయగలరు.

రెండు ప్రపంచ యుద్ధాల విధ్వంసం, వాయు కాలుష్యం వలన జీవన్మరణ సంకటాలు, అసమానతలు, దురాచారాల కారణంగా ఉత్పన్నమైన భయంకర సంఘటనలు, ఆపదలను ఉత్పన్నం చేశాయి. అందువలన ఇరవై ఒకటవ శతాబ్దంలో ఇంకా ఎక్కువగా శ్రమించాలి. శక్తి అయితే వీటిలో ఖర్చయింది కానీ, విధ్వంసానికంటే నిర్మాణానికి ఎక్కువ సామర్థ్యం, సాధనాలు అవసరం. దానిని సమయానికి సమకూర్చుకోగలితే ప్రస్తుతం ప్రతి ఒక్కరినీ ఉద్రేకానికి, ఆందోళనకు, భయానికి గురిచేస్తున్న దుష్టచింతన, భ్రష్ట ఆచరణల వలన ఎదురయ్యే అసంఖ్యాక సమస్యలకు సమాధానం లభిస్తుంది.



## 11. యుగపరివర్తన ప్రతిభే చేస్తుంది

ప్రయోజనం పెద్దదైనా దానికి సమాధానం సరళమైనది. ప్రతిభల పరిష్కార కార్యం ప్రారంభమై అది ఆవిర్భవించే పరిసి&థతులు తయారైతే దీని ఆధారంగా విశ్వవ్యాప్త కార్యాలను సాధించవచ్చు. సామాజిక మరియూ ప్రాంతీయ సమస్యలు నివారించుట ఇంకా సరళతరమవుతాయి.

ప్రతిగొప్ప కార్యానికి తదనుగుణమైన శక్తి కావాలి. అది లేకుండా చిన్నచిన్న కార్యాలు కూడా పూర్తికావు. ప్రతి గొప్ప కార్యానికి ఊర్జా కావాలి. మరి యుగనిర్మాణం లాంటి విశ్వవ్యాప్త మరియు అత్యంత బరువైన పనిని శ్రేష్ఠమైన ప్రతిభావంతుల భుజాల మీద పెడితే తప్ప పూర్తవుతుందని ఊహించను కూడా లేము.

విశ్వవ్యాప్త యుగనిర్మాణ సంరచనను ఎవరైతే ఆలోచించి నిలబెట్టారో వారు ఈ పుణ్య ప్రయోజనాన్ని పూర్తి చేయడానికి ఒక మంచి ప్రాణశక్తి సంపన్నుల సేనను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని గుర్తించారు. సరియైన సమయానికే తయారయ్యే ఏర్పాట్లు చేశారు. ఈ చర్చ, ఉద్బోధన వారికోసమే. పరిష్కరింపబడిన ప్రతిభ సరియైన పరిమాణంలో, సరియైనరీతిలో ప్రయోగించగలిగితే ప్రపంచ స్వరూపము, హద్దులను మార్చివేయడానికి సృష్టి నియంతకు ఏ విధమైన అవరోధాలు ఉండవు.

ప్రాచీన కాలంలో కూడా మనస్వీలు ఒకరిని మించి ఒకరు ఆశ్చర్యకరమైన పనులు చేశారు. వారిలో అగస్త్యుడు సముద్రాన్ని పీల్చివేయడం, హనుమంతుడు పర్వతాన్ని ఎత్తడం, విశ్వామిత్రుని పర్యవేక్షణలో రామరాజ్య స్థాపన, ఇలాంటి సంఘటనలన్నీ చెయ్యి లేక చావు అన్న దృఢ సంకల్పంతోదిగితే దేనినైనా సాధించి చూపించవచ్చని తెలియజేస్తున్నాయి. గంగను స్వర్గం నుండి భూమిమీదకు దించడంలో భగీరథుడు విజయం సాధించాడు. మరి నవ నిర్మాణ భగీరథులు తమ భ్రమల జంజాటం నుండి బయటపడి సక్రమమైన, సరళమైన పనిచేసే సమర్థులు కాలేరా?

ఎవరి ప్రతిభ అయినా రాటుదేలడం అనేది వారి దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండదు. అది పూర్తిగా వారి చేతిలోనే ఉంటుంది. శరీరంతో ఇష్టానుసారంగా పని చేయించవచ్చు. దానిమీద పూర్తి నియంత్రణ మనదే. ప్రపంచంలో ప్రస్తుతం వాడుకలో ఉన్న విషయాలే అంతా అని నమ్మేవారికి ఏమని చెప్పగలం? ఇతరత్రా తమ మనోబలాన్ని, ప్రయత్నాన్ని సరియైన దిశలోకి మరల్చుకోగలిగితే ప్రతివ్యక్తి ఆంతరిక ప్రేరణతో ఏదైనా సాధించి చూపవచ్చు. ఇది కొత్త ప్రయోగం కాదు. పూర్వకాలంలో ఇలాంటి ప్రయోగాలే జరుగుతూ ఉండేవి. యుగాలు మారుతూ ఉండేవి. మనిషి తన ఆచార, సంప్రదాయాలను ఆమూలాగ్రం మార్చుకుంటూ ఉన్నాడు. ఈ సారి మహాకాలుడు విసిరిన సవాలును



స్వీకరించి తీరవలసిందే.

గాంధీ, బుద్ధుడు, క్రీస్తు మొదలైన వారి ధార్మిక ఉద్యమాల విజయం వెనుక భగవంతుని ఇష్టమే పనిచేసింది. ఈసారి ప్రతిభావంతులు ఆ సరంజామాను జోడిస్తున్నారు. సరియైన సమయానికి అది పూర్తవుతుంది కూడా. ఇది అసంపూర్ణంగా మిగిలిపోదు. ఎందుకంటే ప్రతిభావంతులు ఎప్పుడు హుంకరించినా విశిష్ట ప్రతిభను వికసింపజేశారు. ఇది ప్రతిభావంతుల ప్రత్యేకత. ఇందుకోసం గాంధీ, బుద్ధుడు, వినోభాభావేల లాగానే శరీరబలం, సాధనబలం, బుద్ధిబలం అంతగా అవసరం లేదు. స్వల్ప కాలంలోనే తమ పరిచిత ప్రాంతంలో ప్రతిభను ప్రతి ఒక్కరూ ప్రదర్శించవచ్చు. జటాయువు, ఉడుత, శబరి లాగా చమత్కారాలు చేసి చూపించవచ్చు. ఇది అల్పులకు కూడా సాధ్యమే.

ఇరవై ఒకటవ శతాబ్ధంలోని ఈ ఉద్యమంలో భాగస్వామ్యం స్వీకరించడానికి భావ సంవేదనలు ఉన్న వర్గాన్ని ఆహ్వానించడం జరిగింది. ప్రారంభము దృష్ట్యా తేలిక పనులే అప్పజెప్పబడ్డాయి. యుగసంధి మహాపురశ్చరణ అంతర్గతంగా జపం, సాధన, సమయదానము, అంశదానము, సాప్తాహిక సత్సంగాలు, సంచీ – గ్రంథాలయాలు మొదలైనవి. వాటిని తేలిక స్థితికి చెందిన స్కౌట్ స్థాయి వ్యాయామంగా భావించాలి. వీటి ద్వారా అభిరుచి, శ్రద్ధ పెరుగుతూ ఉండాలి.

## 12. అనగడత తొలగి సుగడత వికసించాలి

పృథ్వీ ఉత్తర ధృవం అఖిల బ్రహ్మాండంలో వ్యాపించియున్న పదార్థ సంపద నుండి తనకు అవసరమైన తత్త్వాలను ఆకర్షించుకుంటూ ఉంటుంది. అవే భూమి యొక్క వివిధ అవసరాలను తీరుస్తాయి. మిగిలిన నిరర్థక అంశాలను, ఆ పదార్థాలను దక్షిణ ధృవ మార్గం నుండి చెత్తను విసిరివేసినట్లు విసిరివేస్తుంది. ఇదే పని మానవ శరీరం కూడా చేస్తుంది. అది తన అభిరుచికి, స్వభావానికి అనుగుణంగా చేతనాతత్వాన్ని ఆకర్షించుకుంటూ, వదులుతూ ఉంటుంది. అదే పెట్టుబడిగా తన పని తాను చేసుకుంటుంది. దేనిని గ్రహించాలి, దేనిని బహిష్కరించాలి అనేది మనిషి మానసిక అయస్కాంత ఆకర్షణ శక్తిమీద ఆధారపడి ఉంటుంది. మనసు గనుక ఉన్నతంగా తయారై ఉంటే దాని ఆకర్షణ విశ్వబ్రహ్మాండం నుండి తన స్థాయి సహకార తత్త్వాలను ఆకర్షించుకొని నింపుకుంటూ ఉంటుంది. అయితే ఆ మూలధనరాశి తన మనోబలానికి అనుగుణంగానే జమ అవుతూ ఉంటుంది. అలాగే మనుషులకు జన్మతోనే శక్తుల వైభవం కావలసినంత లభించింది. అయితే అవి నిద్రావస్థలో ఉంటాయి. అవసరమైనపుడు వాటిని ప్రయత్నపూర్వకంగా జాగృతం చేసి పనిలోకి తేగలగాలి. భూగర్భంలో విభిన్న స్థాయి రసాయనిక పదార్థాలు ఉన్నాయని అందరికీ తెలుసు. ఆకాశం నుండి భూమిమీదకు నిరంతరం ప్రాణతత్వం వర్షిస్తూ ఉంటుందనేది కూడా అందరికీ తెలిసిన విషయమే. వనస్పతులు, ప్రాణుల జీవనం ఈ ఉభయ పక్ష అనుదానాలు ఆధారంగానే నడుస్తూ ఉంటుంది. మానవీయ వ్యక్తిత్వానికి కూడా ఇదే వర్తిస్తుంది. అతడు తను కోరిన ప్రగతి కోసం తన శక్తులను ఎంత స్థాయిలోనైనా అభివృద్ధి చేస్తాడు. స్వశక్తితో కోరిన దిశగా ముందుకు సాగగలడు. సారం భూమిలో ఉంటుంది.



అది బయటకు రావాలంటే నీళ్ళు వర్షించడం కూడా అవసరం. లేకపోతే సారం పచ్చదనాన్ని సంతరించుకోలేదు. మనిషి తనలో ఉన్న ప్రత్యేకతలను కూడా అభివృద్ధి పథంలోకి మార్చుకోవాలి. దానితోపాటు అదృశ్య జగత్తులో విస్తృతంగా ఉన్న వైభవంలోని అంశను కూడా తన ఆకర్షణ శక్తితో లాక్కొని అత్యధిక సుసంపన్నంగా తయారుకావాలి. తన గుణ-కర్మ-స్వభావాన్ని చురుకుగా, సంస్కారవంతంగా తయారుచేసుకోవడం మరియు ఈశ్వరీయ సాన్నిధ్యాన్ని స్థాపించుకొని విస్తృత శక్తికోసం తగిన ఆకర్షణ శక్తితో లాగడం. ఈ రెండు నియమిత రూపంలో జరుగుతూ ఉంటే ప్రగతికి కావలసిన సక్రమమైన సరంజామా జోడించే సముచిత వ్యవస్థ తయారైందని భావించవచ్చు. ఈ సత్యాన్నే దృష్టిలో ఉంచుకుని చింతన, చరిత్ర మరియు స్వభావాలను - గుణ, కర్మ మరియు భావ సంవేదనలను రోజురోజుకూ అత్యంత ఉన్నతంగా తయారుచేసుకుంటూ సాగే అవసరాన్ని గుర్తుంచుకోవలసిందిగా గట్టిగా కోరడమైంది. దానితోపాటు ఈ విరాట్ విశ్వ కామధేనువు అనుకూలతను పొంది అమృతం నిండిన పాలను త్రాగే లాభాన్ని పొందుతూ ఉండాలి.

ప్రాణం మనది. ప్రతిభ కూడా మనదే. అయితే అవి అస&థ వ్యస&థ స్థితిలో ముళ్ళ పొదలుగా ఉన్నాయి. వాటిని రమ్యమైన ఉద్యానవనంగా మార్చడానికి నైపుణ్యంగల తోటమాలి లాంటి అనుభవం మరియు నిరంతర జాగురూకత కావాలి. ఇది చేయగలవారే 'ఈశ్వర అంశ అయిన జీవి అవినాశి' అనే ప్రతిపాదన పదహారణాల సత్యంగా గుర్తించగలరు. ఇందులో ఎటువంటి అత్యుక్తి లేదు. తమనితాము విస్మరించుకున్నవారే నష్టపోతారు. తమని తాము అవమానించుకుంటూ, అవహేళన చేసుకునేవారిని ఇతరులు కూడా తిరస్కరిస్తారు. అది వారికే నష్టం.

# 13. గొప్ప ప్రయోజనాల కోసం ప్రతిభావంతుల ఆవశ్యకత

**ఇరవై ఒకటవ శతాబ్దంలో తమ తమ భావనలు అర్హతలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఎంతో కొంత చేసి తీరవలసిందే. పనుల వత్తిడి, కొరతల కారణంగా ఏమిచేయాలో తోచకపోతే మీ పరిస్థితిని, మానసిక స్థితిని తెలియజేస్తూ శాంతికుంజ్‌ని సంప్రదించండి.**

ముఖ్యంగా ఈ శతాబ్దంలో ప్రఖర ప్రతిభావంతులు చాలా పెద్ద సంఖ్యలో అవసరమవుతారు. గత శతాబ్దంలో కాలుష్యం వ్యాపించింది. దుర్భావనలు పెరిగాయి. అంధ విశ్వాసాలు మూఢ నమ్మకాలు బాగా విస్తరించాయి. వాటిలో సామాన్య మానవుల కంటే ప్రతిభావంతుల దోషాల ద్వారా జరిగిన అనర్థాలే ఎక్కువ. ఇప్పుడు మారవలసిన సమయం వచ్చింది. చెత్తను వెదజల్లినవారే దానిని శుభ్రం చేసి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కూలగొట్టే కార్మికులు చౌకగా లభిస్తారు. కాని కళాత్మక నిర్మాణానికి ఎక్కువ నైపుణ్యం కలిగిన కార్మికులు కావాలి. నవ నిర్మాణంలో వినియోగింపబడే ప్రతిభావంతుల దూరదృష్టి, నైపుణ్యం, తపన, అత్యంత ఉన్నత స్థాయిలో ఉండాలి. వారి అంతరంగం కూడా ఉజ్వలంగా ఉండాలి. బాహ్యంగా కూడ ఇంత అవకాశం, సాధనాలు కూడా వారి వద్ద ఉండాలి. తద్వారా అనావశ్యక ఆలస్యానికి తావివ్వకుండా కొత్త యుగానికి నష్టపరిహారం చెల్లించి



నవనిర్మాణాన్ని విశ్వకర్మ లాంటి తపనతో చేయగలగాలి. ఒకే పక్షముగా ఆలోచించకూడదు. బహుముఖ అవసరాల ప్రతి విభాగాన్ని నిర్వహించడంలో తమ దక్షతను ప్రదర్శించాలి. ఈ నిర్మాణమే ఈనాటి అతి పెద్ద కార్యం. సృష్టికర్తే పని పూర్తి చేసి చూపిస్తాడు. మౌనంగా చూస్తూ ఉండేవారు సాక్షులుగా నిలబడి చూస్తూ ఉంటారు. వీరి గుంపు పెద్ద అడ్డంకి. మురికిని, గందరగోళాన్ని వ్యాపింపజేయడమే అవగాహనలేని వారి పని.

సృష్టికర్త నిర్మాణ ప్రేరణ ఏ గతిలో నడుస్తున్నది, ఉజ్వల భవిష్యత్తు రావడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది. ఇది పరీక్షించి తెలుసుకోవడానికి ఒకే ఒక ఉపాయం ఉంది. ఎంత మంది అంతః కరణాలలో ఈ పరీక్షాసమయంలో అసాధారణ నైపుణ్యం ప్రదర్శించే ఉత్సాహం ఉప్పొంగుతోంది? స్వార్థం కంటే పరమార్థాన్ని ఆచరించడానికి ఎంత ధృడంగా నిర్ణయించుకుంటున్నారు? ఇప్పటి పెద్ద ఆవశ్యకత – నవనిర్మాణం గురించి ఎవరైనా ఎంతో కొంతైనా ఆలోచించగలరు. అయితే క్రియారూపంలో ఎంతో కొంత చేయడం అనేది స్వంత ఆకాంక్షలను తగ్గించుకొని సమయాన్ని, శ్రమను, మనోయోగాన్ని మరియు సాధనాలను అత్యధికంగా దీనికొరకు వినియోగించేవారికే సాధ్యమవుతుంది. భవనాన్ని నిర్మించడానికి ఇటుకలు, సున్నం, సిమెంట్, కలప, ఇనుము మొదలైనవి అనివార్యం. యుగనిర్మాణం కూడా అలాంటి అనేక సాధనాలను కోరుతుంది. వాటిని సమకూర్చడానికి ముందుగా తమ

అనుదానాలను ఇచ్చేవారే ఇతరులు కూడా తమను అనుసరిస్తారని, అలాంటి సమర్థన, సహకారం అందిస్తారని ఆశించాలి.

యుగ నిర్మాణం లాంటి గొప్ప బాధ్యతను నిర్వర్తించడంలో సృష్టికర్త యొక్క అత్యున్న నిర్మాణ శక్తులే ప్రముఖ భూమికను పోషిస్తాయి. మనిషి నిర్మించేది తక్కువ, నాశనం చేసేది ఎక్కువ. ఇది సగటు మానవుని స్థితి. అయితే, ఎక్కడ నిర్మాణమే ఏకైక లక్ష్యంగా ఉంటుందో అక్కడ సృష్టికర్త యొక్క సృజన సేనయే అగ్రభాగన నిలిచి పనిచేస్తుంది. ప్రతి సైనికునికి వారి వారి పద్ధతిలో అస్త్రశస్త్రాలు ఉంటాయి. యుగ నిర్మాణంలో ఆదర్శాలపట్ల ధృడమైన శ్రద్ధ ఉండాలి. అలాంటి శ్రద్ధ ఏ ఆకర్షణ వలనో, ఒత్తిడి వలనో సడలిపోకూడదు. అలాంటి వ్యక్తులనే దేవమానవులు అంటారు. వారే ఇలాంటి కార్యాలు చేయగలరని ఆశిస్తాము. మూర్ఖత్వంతో మాయాగ్రస్తులై, విని, ఆలోచించడానికి కూడా తీరికలేని వారి వలన ఏదైనా ఎలా జరుగుతుంది?

ఈశ్వరుని స్వరూపాన్ని అర్థం చేసుకోలేనివారు పాత్రతను, ఉచితానుచితాలను పట్టించుకోకుండా గుడ్డిగా కోరికలు తీర్చేవాడిగా నమ్ముతారు. కానీ వాస్తవిక బ్రహ్మసత్తా జ్ఞానాన్ని పొందినవారు, ఆత్మశుద్ధిని, లోకకళ్యాణానికి, ప్రాముఖ్యాన్నిచ్చే వారికే ఈశ్వరభక్తులని పిలిపించుకునే అర్హత ఉంటుందని తెలుసుకుంటారు. దీనికి ప్రతిగా సజల శ్రద్ధ, ప్రఖర ప్రజ్ఞల వరాలు అనుగ్రహంగా లభిస్తాయి. వారి సమక్షంలోనే పుణ్య ప్రయోజనాలను పూర్తి



చేయకుండా విశ్రాంతి తీసుకోలేని శ్రద్ధ ఆవిర్భవిస్తుంది. అలాంటి కోరిక తీవ్రంగా ఉంటే కామం, కోరికలు మరియు అహంకారాల మోహ నిద్ర దగ్గరకు రాదు. వచ్చి వెనక్కు లాగదు. ఇలాంటి వారినే నరరత్నాలు అంటారు. ప్రేరణలను అందించే చరిత్రను వారే సృష్టిస్తారు. వారి కాలి గుర్తులను అనుసరిస్తూ సామాన్య సామర్థ్యం గలవారు పరమ లక్ష్యాన్ని చేరుతూ ఉంటారు. ఇలాంటివి చిన్న పెద్ద రూపంలో అవిర్భస్తూ ఉంటే భావపూర్వకమైన పరివర్తన తప్పకుండా వస్తుందనడంలో ఎటువంటి సందేహము లేదు. కొమ్మలు వస్తే మొగ్గలు తొడుగుతాయి. పూలు వికసిస్తాయి. వాతావరణం శోభాయమానమవుతుంది. వృక్షాలు పండ్లతో నిండి తమ రాకను అందరికీ తెలియజేసి ప్రతి ఒక్కరినీ సంతోషపెట్టే స్థితి రావడానికి ఎంతో సమయం పట్టదు.

ఈ రోజులలో సగటు మానవుడు స్వార్థాన్ని తీర్చుకోవడంలోనే మడమ నుండి తలవరకు మునిగి ఉన్నాడు. అతని కళ్ళు ఆర్ద్రతను కోల్పోయి నలువైపులా పతన పరాభవాలనే చూస్తున్నాయి. అవాంఛనీయతను ఔచిత్యంగా మార్చడానికి ఏదైనా చేయాలని కూడా తోచదు. ఎవరి చెవులకు పీడితుల మూలుగు వినిపించదో, నర్తకి కాలి అందియల గజ్జెల గలగలలే హాయినిస్తాయో వారు యుగ పిలుపును, ఈశ్వరవాణిని ఎలా వినగలుగుతారు? మానవీయ భావ అనుభూతులు పలాయనం చిత్తగించిన చోట, శ్మశాన వాతావరణం, నీరసం వ్యాపించి యున్నచోట వినయంతో కూడిన

స్నేహ సౌభ్రాతృత్వం ఎలా ఉంటుంది? అలాంటి దిశలో అనేక మంది ఎలా అడుగుముందుకు వేయగలరు? ఇలాంటి వాతావరణంలో ఏదైనా పుణ్య పరమార్థాన్ని ఆచరించాలనే ఆలోచనవస్తే ఈ ఆకాశంలోనే ఉదయిస్తున్న నక్షత్రాల మెరుపు ప్రారంభమైందని, రాత్రిని కూడా రత్నాలతో పొదిగిన వెన్నెల అలంకరించే మంగళమయ సమయం ఆగమనం ప్రారంభమైందని భావించవచ్చు.

ఆదర్శాల పట్ల శ్రద్ధ, కర్తవ్యం పట్ల అభిరుచి ఎక్కడైనా ఉదయిస్తున్నదీ అంటే అక్కడ ఒక దేవమానవుడు ఆవిర్భివిస్తున్నాడని అర్థం చేసుకోవాలి. పెద్ద పనులు పెద్దవారే చేయగలరు. ఏనుగు బరువు ఏనుగే మోస్తుంది. గాడిద వీపు మీద ఆ బరువు పెడితే దాని నడుమే విరిగిపోతుంది. క్షుద్రక్రిమి కీటకాలు తమ ఆస్తిత్వాన్ని కాపాడుకునే పరిధిలోనే శక్తులను పోగొట్టుకుంటాయి. ఆదర్శాలను ఆలోచించి, ఉత్కృష్టతను కలిగి యుగధర్మానికి అనుగుణంగా ఏదైనా చేయాలని ఆలోచన వాటికుండదు.

వర్షాలు వస్తే పచ్చదనం సునాయాసంగానే సర్వత్రా ఉదయిస్తుంది. వసంతం వస్తే ప్రతిచెట్టు, మొక్క మీద పువ్వులు శోభాయమానంగా వికసిస్తాయి. ఈ నవ నిర్మాణ పుణ్యవేళలో కొంచెం వేడి పొందితేనే పాలమీద మీగడ తేలడం ప్రారంభమవుతుందని భావించవచ్చు. నవయుగ చమత్కారం అరుణోదయంలాగా ఎలాంటి దృష్టికోణం ఉదయిస్తుందంటే,



ప్రజలు తమ జరుగుబాటు పట్ల స్వల్ప సంతోష దృష్టికోణాన్ని అలవరచుకుంటారు. యుగధర్మ బహుముఖ ప్రయోజనాలను సాధించడానికే వారి సృజన అవతరణ జరిగిందనిపించే విధంగా పనిచేస్తారు. ఆశించని సెలయేరు భూమిని చీల్చుకుని వచ్చిన విధంగా రాబోయే రోజులలో సంఘటనలు ఉంటాయి.

కాలం తన గతిలో తాను తిరుగుతూ, మారుతూ ఉంటుంది. అయితే ఎప్పుడైనా ఆకస్మిక పరివర్తన కనబడినపుడు దానిని సంధ్యాకాలం లాంటి పరివర్తనాపర్వంగా భావించాలి. పరివర్తనాపర్వం చాలా దగ్గరగా ఉంది. అందులో చాలా మార్పులు జరగాలి. కాని పరివర్తన ప్రథమకిరణాలు ఎక్కడ ఉదయించినా దానిని ప్రఖర ప్రతిభావంతుల అభినవ ఉద్భవంగానే చెప్పాలి. భగవంతుడు మనిషి రూపంలో పరివర్తన చెందుతాడు. అతని స్వంత గతివిధుల పరివర్తన విశ్వపరివర్తనకు భూమికగా తయారై విస్తృతంగా వ్యాపిస్తూ ఉంటుంది.

ప్రణాళిక, ప్రేరణ, దక్షత, వ్యవస్థ మరియు సమర్థత భగవంతుడివి. అయితే ఎవరి అంతరాత్మలో యుగానికి అనుగుణంగా శ్రద్ధ, అభిరుచి జాగృతం అయ్యాయో వారికే ఆ కీర్తి లభిస్తుంది. కోడి నిద్రలేచి తాను నిద్రలేచినట్లు అందరికీ తెలియజేస్తుంది. దాని కూతను విని అసంఖ్యాకులకు బ్రహ్మముహూర్త సూచన లభిస్తుంది. వారుకూడా అరుణోదయ వేళ ప్రయోజనాన్ని పొందడానికి కార్యరంగంలో అడుగుపెట్టడం రాబోయే రోజులలో చూస్తాము.

## 14. సద్బుద్ధి ఎలా ఉదయిస్తుంది?

కొరతలు, ఆపదల వలన రాబోయే రోజులలో మనిషి వ్యాకులతకు గురవుతాడు. ఇలాంటి స్థితిలో అతడు ఇతర సంపన్నుల సహాయం మీద కూడా ఆశపడతాడు. సహాయం చేసేవారు ఇందులో కర్తవ్యపాలనను, పుణ్యపరమార్థాన్ని అనుభవిస్తారు.

బలహీనత, అనారోగ్యం, దారిద్ర్యం, శత్రుత్వం, మూర్ఖత్వం మరియు అనుమానాలు లాంటి ఎన్నో కారణాలు, దుఃఖాలను పెంచి నష్టానికి గురి చేస్తాయి. అయితే వీటన్నింటి మూలంలో అన్నింటికంటే పెద్ద ఆపద ఒక్కటే. దానిపేరే 'దూరదృష్టి లేమి' . దీనినే అవివేకం అని కూడా అంటారు. దిగ్భ్రాంతి చెందిన మనిషి తనకి తాను తెలివైన వాడినని అనుకుంటూ కూడా కుచక్రంలో ఇరుక్కుంటాడు. దారితప్పి అడుగడుగునా దెబ్బలు తింటూ ఉంటాడు. దీనికి దురాచరణ కూడా ఒక కారణమవుతుంది. ఈ కారణంగానే గుణ-కర్మ స్వభావాలు నికృష్టంగా తయారవుతాయి. వేళ్ళనుండి అనేక కొమ్మలు, ఆకులు వికసిస్తాయి. ఇదే విధంగా ఒక్క అవివేకం వలన అనేక సమస్యలలోను, ఆపదలలోను చిక్కుకోవలసి ఉంటుంది.

ఆకులను తడిపే వ్యవస్థ సాధ్యం కాదు. అందుకే వేళ్ళలో ఎరువు, నీళ్ళు పోసి, నాశనం చేసే వారినుండి కాపాడడానికి కాపలాదారుని పెట్టుకోవాలి. ఇన్ని ఏర్పాట్లు చేయకపోతే మంచి భూమిలో నాటిన మంచి విత్తనాలు కూడా మొలకెత్తే స్థితికి రావు.



సద్జ్ఞానం సమస్త ఆపదల నివారిణిగా గుర్తించబడింది. ఎక్కడ మంచి బుద్ధి ఉంటే అక్కడ నానారకాల సంపద ఉంటుంది అని రామాయణ కథనం. అనగా ఆలోచనా శక్తి ఎక్కడ ఉంటుందో అక్కడకు అనేక సౌకర్యాలు, సంపదలు ఆకర్షించబడతాయి. ఈ కారణంగానే సద్బుద్ధికి అధిష్ఠాత్రిగా గాయత్రి గుర్తించబడుతుంది. మానసిక స్థితి పరిస్థితులను నిర్మిస్తుంది. పరిస్థితులే అభివృద్ధికి, పతనానికి కారణమవుతాయి. మనిషి తనకు తానే శత్రువని, కావాలనుకుంటే తనకు తాను మంచి మిత్రుడుగా తయారుకాగలడని శ్రీకృష్ణుడు భగవద్గీతలో నిజమే చెప్పాడు. కనుక మనల్ని మనం పతనం చేసుకోకూడదు. అభివృద్ధిని సాధించాలి.

అసాధ్యమైన రోగాలతో పోరాడుతున్న రోగులు - ఆశ, విశ్వాసాల బలంతో కొంతకాలానికి ఆరోగ్యవంతులవుతారు. కాని అపనమ్మకం, భయం మరియు అశుభ చింతన చేసేవారు చిన్నచిన్న రోగాలను కూడా భూతద్దంలో చూసి బలవంతంగా మృత్యుముఖంలోకి వెళ్తారు. అశుభ చింతన చేసేవారు జీవనశక్తి మరియు సాహసంలో సగభాగాన్ని పనికిరాని అలవాట్లలోనే నష్టపోతుంటారు. కష్టాలు, అడ్డంకులు ప్రతి ఒక్కరి జీవితంలో వస్తుంటాయి. ధైర్యంతో, సాహసంతో పోరాడి నపుడు ఓడించలేని సమస్య ఏదీ వాటిలో ఉండదు. సహనశీలత అనేది సాహసాన్ని, ధైర్యాన్ని అందించే ఒక మంచి గుణం. జీవిత ఖైదు శిక్ష పడిన ఖైదీకూడా ఆ ఆపదను దృష్టిలో పెట్టుకోకుండా సొంత ఇంటిలాగే జీవిస్తాడు. శిక్ష పూర్తయ్యాక తిరిగి వస్తాడు. నిర్మానుష్యమైన, దట్టమైన పొలాలలో లేదా తోటలలో కాపలావాడు

నిర్భయంగా కాపలాకాస్తూ ఉంటాడు. అయితే పిరికివారు ఇళ్ళలో ఎలుకలు చేసే అల్లరికూడా భూతాలు భయపెడుతున్నట్లు వణికిపోతుంటారు. మనం ఊహించి భయపడినంత హానిని ఏ శత్రువూ మనకు చేయలేదు. కొంతమంది పేదరికంలో కూడా నవ్వుతూ, నవ్విస్తూ జీవిస్తారు. అయితే ఎంతోమంది కావలసినంత సంపద ఉన్నా ఇంకా ఎక్కువ దాహాన్ని ప్రదర్శిస్తూనే ఉంటారు. ఇది మనసు ఆట. ఎవరి ప్రపంచం వారికి వేరుగా ఉంటుంది. అది వారంతట వారే సృష్టించుకుంటారు. పరిస్థితులు, సహచరుల సహకారం కూడా ఎంతోకొంత ఉంటుంది. జీవితం తడిసిన మట్టి లాంటిది. దానిని మనకు కావలసిన ఆకారంలోకి మలుచుకోవచ్చు.

అలంకరణ, ఠీవి, దర్పాలకు పోయి సర్వనాశనమయ్యే వారి కథలు ఎన్నో ఉన్నాయి. జయచంద్రుడు, మీర్జాఫర్ లాంటి వారు ఈ కోవలోకే వస్తారు. శత్రువు మీద ప్రతీకారం తీర్చుకునే నెపంతో ఎన్నో అనర్థాలు జరుగుతూ ఉన్నాయి. ఈర్ష్య కూడా ప్రత్యర్థులను మట్టి కరిపించడంలో తక్కువ పాత్రనేమీ పోషించడం లేదు. ఈర్ష్యా ద్వేషంతో అగ్నికాండను రచించి తమకు తామే కలుపు మొక్కలు లాగా మాడిమసైపోతున్నారు. యుద్ధ గాథల వెనుక కూడా ఈ దుష్ప్రవృత్తులే ప్రధాన భూమికను పోషిస్తుంటాయి. వీటిని కూడా దుస్సాహసంగానే పరిగణించాలి. దురాచారులు, తీవ్రవాదులు, కుట్రదారులు ఇలాంటి ధ్వంస రచనలే చేస్తూ ఉంటారు.

ఈనాడు అంతటా ప్రశ్న వేరేవిధంగా ఉంది. నిర్మాణం మరియు ఉన్నతి కోసం, ఎవరిలో సద్భావనలు, ఎంతవరకూ ఉన్నాయి?



స్వార్థానికి వ్యతిరేకంగా పరమార్థంతో ఎవరు శోభిల్లుతున్నారు? ధ్వంసకారులలాగా మీసాలు మెలిపెట్టి అహంకారాన్ని ప్రదర్శించే గర్వం సృజన సాధకులకు శోభనివ్వదు. నిర్మాణ కర్తల నిదానం చందనం లాంటిది. చాలా సమీపానికి వెళితే తప్ప ఆ సుగంధాన్ని పీల్చుకోలేము. కానీ ధ్వంస దుర్గంధం తన ప్రాంతం మొత్తాన్ని దుర్గంధంతో నింపుతుంది. తన ఉనికిని దూర-దూరాలకు తెలియజేస్తుంది. దుర్మార్గంతో కూడిన దుర్ఘటనలు దూరప్రాంతాలలో కూడా చర్చనీయాంశమవుతాయి. సేవ-సద్భావనలు నిండిన కార్యాలు ఎవరో కొద్దిమందికి మాత్రమే తెలుస్తాయి. దుష్ట-దురాచారులు దూర ప్రాంతాలలో తమ గురించి చెప్పుకుంటారని విని అహంకారపూరితులవుతారు. అలాంటి ప్రచారం సేవా-సద్భావనా కార్యాలకు అవసరం లేదు.

ఈ పరిస్థితులలో సత్ప్రవృత్తులను పెంచి పోషించే సత్ప్రయోజనాలకోసం ఎవరో దూరదృష్టిగల సద్భావనా సంపన్నులే ముందుకు రాగలరు. అనుకరించదగ్గ ప్రత్యక్ష ఉదాహరణ లేకపోవడం వలన మన ఉత్సాహం కూడా నీరుకారిపోతూ ఉంటుంది. శిథిలాలను తొలగించి ఏ విధంగా నూతన విశాల భవ్య భవన నిర్మాణ ప్రణాళిక తయారుచెయ్యాలి? అందుకోసం నిరంతరం కార్యోన్ముఖులమై అవసరమైన సాధనాలను సమకూర్చుకునే ధైర్యాన్ని కూడదీసుకునే మార్గంలోనే సంచిత కుసంస్కారాలు మరియు వర్తమాన ఆచారాలు అవరోధాలుగా నిలుస్తూ ఉంటాయి.

## 15. ఈనాటి అత్యున్నత ఆవశ్యకత

చేయవలసిన పని ఒక్కటే. దానిని వేలాది చిన్న-పెద్ద పనుల సమూహంతో విస్తృతమైనదిగా పోల్చవచ్చు. పదార్థాల మార్పు సులువైనది. ఇనుమును కూడా కరిగించి మరో మూసలో తయారుచేయవచ్చు. వేష విన్యాసాలతో కురూపిని కూడా రూపవంతుల వరుసలో కూర్చోపెట్టవచ్చు. కానీ చిరకాల చెడుకర్మల కారణంగా-స్వభావంగా, అలవాటుగా మారిన ఆలోచనలను ఏం చెయ్యగలం? క్రింద పడవేయడంలో భూమి ఆకర్షణ శక్తి అనుక్షణం బలంగా పనిచేస్తుంది. కానీ పైకి లేవడానికి లేదా లేపడానికి అవసరానికి అనుగుణంగా సమర్ధసాధనాలు కావాలి. దీనికోసం శక్తినంతా ఉపయోగించాలి. ఆకతాయిలు ప్రయోగించే శక్తికంటే శ్రేష్ఠకార్యాలు చేసే వారిలో వందలాది రెట్ల సామర్థ్యం ఉండాలి. ఏ ఇంటినైనా ఒక్కరోజులో పడగొట్టవచ్చు. దీనికి ఒక పలుగు-పార సరిపోతుంది. కాని దానిని నూతన పద్ధతిలో తయారుచేయాలంటే ఎంత సమయం, ఎంత నైపుణ్యం కావాలో సహజంగానే ఊహించవచ్చు. కీర్తి అనేది నిర్మాణానికి లభిస్తుంది కానీ ధ్వంసానికి కాదు.

ప్రస్తుతం మన ముందున్న పెద్ద పని ఒక్కటే. జనుల మనసులను, మస్తిష్కాలను ఆవరించియున్న దుర్భావనలను నివారించడానికి ఎంత కఠినమైన, ఎంత శౌర్య పరాక్రమాలు గల కష్టాన్ని, శ్రమను సమీకరించాలి? ఇది కేవలం ఉపన్యాసాలతో జరిగేది కాదు. దానికి అనుగుణమైన వాతావరణం కావాలి. సలహాదారుని వ్యక్తిత్వం తన



కథనాలు లేదా వ్యవహారాలలో ప్రామాణికతను చాటి చెప్పేదిగా ఉండాలి. మంచి తుపాకీ కూడా సరిగా గురిపెట్టినపుడే సమర్ధ వంతంగా పనిచేస్తుంది. వంకరటింకరగా ఉండకూడదు. పిల్లల పిస్తోలు ఎప్పుడూ గురితప్పుతూనే ఉంటుంది. సదాశయాలను, సద్భావనలను తమ జీవితంలో ఆచరించి చూపే వారే ఇతరులను ఉద్ధరించి ముందుకు నడిపి, సృజనాత్మక ప్రయోజనాలను పూర్తిచేసే సామర్థ్యంకలిగి ఉంటారు.

ఆలోచనా విప్లవం (విచారక్రాంతి) ఈనాటి అత్యున్నత ఆవశ్యకత. హేయ చింతనే దారిద్ర్యం, అవిద్య, అనారోగ్యం, దుర్మార్గం మరియు దుష్ప్రవృత్తులకు కారణం. వీటికి వేరువేరు చికిత్సల వలన ఫలితం ఉండదు. రక్త శుద్ధి చికిత్సతోనే రాబోయే రోజులలో లేచే పుండ్లు, మొటిమల నుండి విముక్తి లభిస్తుంది. వేళ్ళను తడిపితేనే చెట్టు పచ్చగా ఉంటుంది. ఆకులను తడిపితే ఇది సాధ్యం కాదు. వికాసానికి, మార్పుకు అనేకరకాల పనులు ఉన్నాయి. వాటన్నింటిని సమీకరించడం కంటే ఆలోచనలలో తారతమ్యాన్ని గుర్తిస్తే ఇతర అన్ని బహుముఖ వికృతుల మీద విజయం సాధించవచ్చు. ఆలోచనలే కార్యాన్ని సృష్టిస్తాయి. కార్యాలే ఉత్థాన, పతనాల భూమికను చూపిస్తాయి. ఆలోచనలను వినయం, మంచితనం, నీతినియమాలు, కర్తవ్య పరాయణత మరియు సమాజనిష్ఠ వైపు మళ్ళించుకోగలిగితే మార్పుకి, వికాసానికి అవసరం అయిన పనులు శరీరం మరియు మనసు ద్వారా వాటంతట అవే జరుగుతాయి.

ప్రాచీనకాలంలో ఇంటింటికి వెళ్ళి తెలియచెప్పడం, తరచూ కలుస్తూ

పరామర్శించే కార్యాల వలన ప్రజల మనసు సంస్కరించబడుతూ ఉండేది. ఎక్కువమందిని ఒకచోట చేర్చడానికి సామూహిక కర్మకాండలు అవసరమయ్యేవి. కాని ఇప్పుడు విజ్ఞానం ఆ కార్యాలను సులభంగా తయారుచేసింది. వాటిని ప్రణాళికా బద్ధంగా ఉపయోగించుకోగలిగితే ఎంత విస్తృతమైన రంగంలోనైనా అనుకున్నది సాధించడం అంత కష్టంకాదు.

మనకు ప్రెస్ ఒక వరం. దీనిద్వారా తక్కువ సమయంలో అత్యధిక మందికి చౌకగా విషయాలను చేరవేయవచ్చు. మైకులు, టేప్ రికార్డర్, వీడియో మరియు స్లైడ్ ప్రొజెక్టర్ లాంటి చౌక అయిన పరికరాలు కూడా ఎక్కువ మంది దగ్గరకు తక్కువ సమయంలో ఆలోచనలను ప్రేరేపించే ప్రవాహాన్ని చేరవేయగలవు. ప్రణాళికా బద్ధంగా పనిచేసే సంగీత మండలీల ద్వారా కూడా జనజాగరణ కార్యాలు నిర్మించి గొప్ప గొప్ప పరిణామాలు సాధించవచ్చు. ఇలాగే విరుద్ధమైన దిశలో ప్రవహించే ఆలోచనా ప్రవాహాన్ని దిశమార్చి సరిచేసే ఎన్నో మార్గాలను అన్వేషించవచ్చు. ప్రతిభావంతుల సహకారంతో ఈ ప్రచారాన్ని ఇంకా ఎక్కువగా విస్తరింపజేయవచ్చు.

అప్పటికీ మరో సమస్య ఇంకా అలాగే ఉండిపోతుంది. అంతః కరణ లోతుల్లోకి ప్రవేశించి అది క్రియాన్వితం కావడం చూడాలంటే ప్రఖర ప్రతిభావంతులు ముందుకువచ్చి సైన్యాన్ని నడిపితేనే సాధ్యమవుతుంది. ఈ కార్యం పనికిమాలిన వారిది కాదు. వారి పనులు అపహాస్యానికి గురవుతాయి. దూరంగా ఉన్నవారు తెలియని వ్యక్తుల వాచాలతను సహజంగానే విశ్వసించరు. మనసా– వాచా –



కర్మణా ఆదర్శాల పట్ల సమర్పణ భావంగలవారు వెదికితే తప్ప కనపడరు. ఈ అసంగతం కారణంగా ప్రజల మనసులలో అభీష్ట పరివర్తన సాధ్యపడదు. అనేక పరిహాసాల లాగా ధర్మోపదేశాలు కూడా వారికి వినోద కార్యక్రమాలుగానే మిగిలిపోతాయి.

ఈ కష్టాలనే దూరం చేసుకోవాలి. భావనాశీలురైన ప్రజలు తమ మూర్ఖత్వం మీద, నీచత్వం మీద విజయం సాధించే విధంగా ఈ రోజులలోనే సృష్టికర్త దివ్యచేతన అవతరించాలి. బ్రాహ్మణోచిత జీవనాన్ని అంగీకరించండి. ఆదర్శవాదాన్ని కార్యరూపంలోనికి తేవడంలో కష్టాలే ఎదుర్కొనవలసిన అవసరం లేదనే విశ్వాసం మనచుట్టూ ఉన్న వారికి కలగాలి. ఆ విధంగా మన సమగ్ర వ్యక్తిత్వాన్ని తయారుచేసుకోవాలి. ఆర్ధిక దృష్ట్యా సౌకర్యాలు, సాధనాలలో కొంత లోటు ఉండవచ్చు. దానికి ప్రతిగా ఆత్మసంతోషం, లోకంలో గౌరవం, దైవీ అనుగ్రహం లభిస్తాయి. స్వార్ధ బంధనాలలో చిక్కుకుని విలపిస్తూ రోదించే జీవితంతో పోలిస్తే అవి చాలా గొప్పవి.

ప్రస్తుతం అదే జరగాలి, జరిగే తీరుతుంది. భావసంవేదనలు కేవలం కాల్పనిక జగత్తుకే పరిమితం కాకుండా కార్యరంగంలో ఉదయించాలి. సామర్ధ్యానికి అనుగుణంగా ప్రచార ప్రయోజనాలలో స్వాభావికమైన, సాధ్యమైన భావసంవేదనలు ( అనుభూతులు) ను ఆచరించి చూపాలి.

ఇలాంటి సలహాలు, అభిప్రాయాలు ప్రతి సంస్కారవంతమైన అంతఃకరణంలో దైవీ ప్రేరణతో అవతరిస్తున్నాయి. వాటిని హృదయంగమం చేసుకొని కార్యరూపంలోకి తేవడమే ప్రస్తుత అవసరం.

---

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 13

**సృష్టికర్త పరమ ప్రసాదం : ప్రఖర ప్రజ్ఞ**

మూల్యము :

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి,** మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్జ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్జ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్థసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్థ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)